మంగళవారం 16 జూలై 2024
https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



అమిత్ షాతో చంద్రబాబు భేటీ

5

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు..

## బిల్లుకు మంత్రివర్గం ఆమోదం

- ఉచిత ఇసుక విధానానికి కూడా..
- రూ.2 వేల కోట్ల రుణం తెచ్చుకునేందుకు పౌర సరఫరాల సంస్థకు అనుమతి
- ఎన్‌సీడీసీ నుంచి మార్క్‌ఫెడ్ రూ.3,200 కోట్ల రుణానికి ఆమోదం
- 22 నుంచి అసెంబ్లీ సమావేశాలు
- కౌలు రైతులకు సులువుగా రుణాలపై త్వరలో నిర్ణయం
- ప్రకృతి సేద్యానికి మరింత ప్రోత్సాహం
- మంత్రివర్గ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి

2లో



## 'ఇసుక'లో జోక్యం వద్దు

మంత్రులకు స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు

3లో

## రాజంపేటలో నిమ్మచెట్ల నరికివేతపై సీఎం చంద్రబాబు సీరియస్

### పొలిటికల్ పెన్‌కౌంటర్



పెట్టుబడులను ఆకర్షించేలా ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. కొత్త పరిశ్రమల కోసం చంద్రబాబు సర్కార్ కసరత్తు నిర్వహిస్తోంది. గత ప్రభుత్వంలో ఏపీ నుంచి వెళ్లిపోయిన పారిశ్రామిక వేత్తలు తిరిగి వచ్చేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. అమరావతికి రాకుండా ఆగిపోయిన కేంద్ర సంస్థలూ ఆసక్తి కనబరుస్తున్నాయి.

ఆంధ్ర రాష్ట్ర ప్రగతి పీక
పట్టి నులిమె జలగడు!
దేదీప్యపు వెలుగులివ్వ
కదులుతుందు చంద్రుడు!!

ప్రజా రాజధానిపైన
పెట్టుబడుల.. కినుక!
వెళ్లినోళ్లె వస్తున్నరు
బాబు మార్క్ ప్రణాళిక!!

స్థాయిమరచి తిట్టినారు
అమరావతిని ఆనాడు!
అబదాలె నూరుతోంది
ఫ్యాను పార్టి.. ఈనాడు!!

జలగన్నల సర్కారుకు
పట్టలేదు సంక్షేమం..!
ప్రజా ప్రభుత వచ్చెనింక
బాగుపడును ఆంధ్ర రాష్ట్రం!

-మహాదేవ

## పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానం తెద్దాం

- విధి, విధానాలు రూపొందించాలి
- అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశం
- ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల తగ్గుదలపై మంత్రి ఆందోళన
- ఉన్నతవిద్య శాఖపై అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష

4లో



## ఆగస్ట్ 15 నుంచి అన్న క్యాంటీన్లు

- మంత్రి మండిపల్లి వెల్లడి

8

## టీటీడీ జేఈవోగా వెంకయ్య చౌదరి నియామకం

5

## ప్రపంచ దేశాలకు ఆదర్శంగా ఏపీ ప్రకృతి వ్యవసాయం

- పోర్చుగల్ నుంచి రాష్ట్రానికి అవార్డు గర్వకారణం
- నాలుగుదేశాలకు సాంకేతిక సహకారానికి సంసిద్ధం
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రశంసలు

4లో



## ప్రజలు ఛీకొట్టినా మీకు బుద్ధి రాలేదు...

మీడియాపై విజయసాయిరెడ్డి వ్యాఖ్యలను ఖండించిన నారా లోకేష్



- వివరాలు 3 లో..

## పోలీసులే వేధిస్తున్నారు... న్యాయం చేయండి

హోంమంత్రి అనితకు ఫిర్యాదు చేసిన బాధిత కుటుంబ సభ్యులు



- వివరాలు 8 లో..

నేటి నుంచి టీడీపీ కార్యాలయంలో

## అందుబాటులో మంత్రులు, నాయకులు

- వివరాలు 4 లో..

## మదన్‌కు విజయసాయిరెడ్డి డబ్బు ఎందుకిచ్చాడు?

నిలదీసిన టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి



- వివరాలు 7 లో..

చైతన్యరథం

# ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు..

## బిల్లుకు మంత్రివర్గం ఆమోదం

- ఉచిత ఇసుక విధానానికి కూడా..
- రూ.2 వేల కోట్ల రుణం తెచ్చుకునేందుకు పౌర సరఫరాల సంస్థకు అనుమతి
- ఎన్‌సీడీసీ నుంచి మార్క్‌ఫెడ్ రూ.3,200 కోట్ల రుణానికి ఆమోదం
- 22 నుంచి అసెంబ్లీ సమావేశాలు
- కౌలు రైతులకు సులువుగా రుణాలపై త్వరలో నిర్ణయం
- ప్రకృతి సేద్యానికి మరింత ప్రోత్సాహం
- మంత్రివర్గ నిర్ణయాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి



అమరావతి(చైతన్యరథం):ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో మంగళవారం జరిగిన ఈ సమావేశం లో పలునిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంత్రివర్గ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. కొత్త ఇసుక విధానం అమలుకు ఆమోదం లభించింది. నూతన ఇసుక పాలసీ అమలు కోసం త్వరలోనే విధివిధానాలు రూపొందించాలని మంత్రివర్గం నిర్ణయించింది. పౌరసరఫరాల సంస్థ రూ.2 వేల కోట్ల రుణం తీసుకునేందుకు ప్రభుత్వ గ్యారంటీకి అమోదం లభించింది. రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు ఎన్సీడీసీ నుంచి రూ.3,200 కోట్ల రుణానికి క్యాబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు రుణం తీసుకునేందుకు వ్యవసాయ, సహకార కార్పొరేషన్‌కు ప్రభుత్వం గ్యారంటీ ఇచ్చేందుకు క్యాబినెట్ సమ్మతి తెలిపింది. కాగా, పంటల బీమా పథకానికి ప్రీమియం చెల్లింపు, విధివిధానాల ఖరారుకు కమిటీ ఏర్పాటు చేశారు. ఈ మేరకు ముగ్గురు మంత్రు లతో కమిటీ నియమించారు. ఈ కమిటీలో వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు, ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ ఉన్నారు. నెల రోజుల్లో చర్చించి, అధికారులతో మాట్లా డి ఒక నిర్ణయానికి రావాలని కమిటీని సీఎం చంద్ర బాబు ఆదేశించారు. ప్రీమియం చెల్లింపు స్వచ్ఛందంగా రైతులు చేయాలా? లేక, ప్రభుత్వం చెల్లించాలా? అనే అంశాన్ని ఖరారు చేయాలని కమిటీకి నిర్దేశించారు. దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఇక, సంక్షేమ పథకాలు, ఎన్నికల హామీలపై ప్రధానంగా చర్చ జరిగింది. ఇక, ఈ నెల 22నుంచి అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని క్యాబినెట్ సమావేశంలో నిర్ణయించారని మంత్రి పార్థసారథి తెలిపారు.

### ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై చర్చ

ప్రజాస్వామ్యంలో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు ప్రభుత్వాలు చట్టాలు చేస్తాయి. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వంలోని నీతి అయోగ్ ల్యాండ్ టైటిల్ యాక్ట్‌కు ప్రతిపాదనలు చేస్తూ అన్ని రాష్ట్రాలకు పంపింది. బీజేపీ పాలిత రాష్ట్రాలు కూడా ల్యాండ్ టైటిల్ యాక్ట్ అమలు చేయలేదు. దీనిపై పత్రి కలు, మీడియా, మేధావులు అనేక సందేహాలు వ్యక్తం చేశారు. నీతి అయోగ్ ప్రతిపాదించిన చట్టానికి, గత ప్రభుత్వం తెచ్చిన చట్టానికి పోలికే లేదు. ప్రభుత్వ అధికారి టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్‌గా వ్యవహరించా లని నీతి అయోగ్ ప్రతిపాదించింది. గత ప్రభుత్వం తెచ్చిన చట్టంలో స్పష్టత లేకుండా ఎనీ పర్సన్ అని పేర్కొన్నారు. అంటే ప్రైవేటు వ్యక్తులను సైతం టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్‌గా నియమించుకోవచ్చు. ఈ అధి కారికి అపరమితమైన అధికారాలు ఇచ్చారు. ఈ చట్టం ప్రకారం భూ వ్యాజ్యాల్లో సివిల్ కోర్టుల ప్రమేయం పూర్తిగా తొలగించారు. టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారుల (టీఆర్‌వో) దగ్గర సమస్య ఉత్పన్నమైతే వ్యయప్రయా సలకోర్చి నేరుగా హైకోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి. ఈ చట్టం అమల్లోకి వస్తే ప్రస్తుతం ఉన్న రిజిస్ట్రేషన్ వ్యవస్థ, రెవెన్యూ వ్యవస్థ, న్యాయ వ్యవస్థ కనుమరుగయ్యే పరిస్థితి. ఈ చట్టం చాలా హడావిడిగా స్టేక్ హెూల్డర్స్ అభిప్రాయాలను పరిగణలోకి తీసు కోకుండా తెచ్చారు. ఈ చట్టం ద్వారా రిజిస్ట్రేషన్ చేసు కున్న భూయజమానికి జిరాక్స్ కాపీలు మాత్రమే ఇస్తారు. ఒరిజినల్ డాక్యుమెంట్లు సదరు టీఆర్‌వో వద్దే ఉంటాయి. దీని వల్ల ప్రభుత్వం సదరు ఆస్తులను తనఖా పెట్టుకునే అవకాశం ఉందని భూయజమాను లు భయాందోళనకు గురయ్యారు. ఇది ప్రజల ఆస్తు లకు రక్షణ లేకుండా చేస్తుంది. భూ యజమానులు సంఘ విద్రోహ శక్తుల దయాదాక్షిణ్యాల మీద ఆధార పడేలా చేస్తుంది. టైటిల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ (టీఆర్ వో)లు జారీ చేసే జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ (జీపీఏ) లు భూయజమానులను ఇబ్బందులకు గురి చేసే అవ కాశం ఉంది. ఎలాంటి శిక్షణ, అవగాహన లేని టైటి లింగ్ రిజిస్ట్రేషన్ అధికారులవల్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో మరిన్ని అవరోధాలు,గొడవలు ఉత్పన్నమయ్యే పరిస్థితి. టైటిల్ రిజిస్ట్రేషన్ అధికారులు, టైటిల్ అప్పిలేట్ అధి కారులు స్థానిక రాజకీయ నాయకుల ఒత్తిడికి తలొగ్గి వారి ఇష్టాయిష్టాలకు అనుగుణంగా రిజిస్ట్రేషన్‌లు, మ్యూటేషన్‌లు చేసే పరిస్థితి దాపురించే అవకాశం ఉంది. ఈ చట్టం వల్ల భూ యజమానులు నిద్రలేని రాత్రులు గడిపారు. ఈ నేపథ్యంలో ప్రజలకు ఈ చట్టంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత కేబినెట్, ప్రజాప్రతినిధులు, మనందరిపైన ఉందని ముఖ్యమంత్రి సూచించారు. గత ప్రభుత్వం చేసిన ఏపీ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వివాదాలను పెంచుతుంది తప్ప తగ్గించదు. రెవెన్యూ వ్యవస్థలను, రిజిస్ట్రేషన్ వ్యవస్థల ను, ల్యాండ్ రికార్డులను పూర్తిగా ధ్వంసం చేసేలా ఈ చట్టాన్ని తెచ్చారు. ఆ చట్టం వల్ల ప్రజలు ఇబ్బందులు పడతారని దాన్ని రద్దు చేశారని మంత్రి పార్థసారథి చెప్పారు.

### ఇసుక పాలసీపై..

కొత్త ఇసుక విధానం తెచ్చేంత వరకు.. ప్రస్తుతం ఉన్న ఇసుక నిల్వలను ప్రభుత్వానికి ఆదాయం లేకుండా ప్రజలకు ఉచితంగా అందించే మధ్యంతర వ్యవస్థ ఏర్పాటు చేసేలా ఈ నెల 8వ తేదీన జారీ చేసిన 43వ నెంబర్ జీవోకు కేబినెట్ ఆమోదం తెలి పింది. ఇప్పటివరకు ఆయా సంస్థలతో గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందాలను నిలిపివేసి, ఉన్న ఇసుక నిల్వ లను సంబంధిత అధికారులకు అప్పగించాలని మైన్స్ అండ్ జియాలజీ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసేందు కు కేబినెట్ నిర్ణయం తీసుకుంది. వినియోగదారుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుంటూ పర్యావరణ హితంగా సమగ్ర ఇసుక విధానం(కాంప్రహెన్సివ్ శాండ్ పాలసీ)-2024ను రూపొందించాల్సిన అవ సరం ఉందని మంత్రివర్గం అభిప్రాయపడింది. విని యోగదారులకు సరసమైన ధరలకు ఇసుక లభించేలా చూడటం, పారదర్శకతను పెంపొందించడం, ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణాను అరికట్టడం,పర్యా వరణ హితం కోరుతూ సుప్రీంకోర్టు,హైకోర్టు, జాతీయ హరిత ట్రిబ్యూనల్(ఎన్‌జీటీ) ఇచ్చిన మార్గదర్శకాల మేరకు సమగ్ర ఇసుక విధానం రూపొందించాలని నిర్ణయించి నట్లు పార్థసారథి తెలిపారు.

### ధాన్యం కోనుగోలుపై..

ధాన్యం కొనుగోలు ప్రక్రియ కోసం రూ.2000 కోట్ల రుణాన్ని వాణిజ్య బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థల నుండి పొందేందుకు రాష్ట్ర పౌర సరఫరాల సంస్థకు మంత్రివర్గం అనుమతి మంజూరు చేసింది. గత ప్రభుత్వ హయాంలో ధాన్యం కొనుగోలు ఒక మండలంలోనిది ఇంకో మండలానికి ట్యాగ్ చేసి... రైతులకు ఇవ్వాల్సిన సొమ్మును నెలల తరబడి ఆపి వారిని ఇబ్బందులు గురిచేశారు. ఇలా గతంలో చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. గత ప్రభుత్వం రబీ సీజన్‌లో ధాన్యం సేకరణ చేసి రూ.1600 కోట్లు ఇవ్వకుండా పెండింగ్ పెట్టింది. గత రబీ సీజన్‌లో సేక రించిన వరిధాన్యానికి 84రోజులు గడిచినా ఎటువంటి సొమ్ము చెల్లించకుండా తాత్సారం చేశారు. ఈ నేపథ్యం లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే బకాయి పడ్డ సొమ్ము రూ.1000కోట్లు సదరు రైతులకు చెల్లిం చింది. రైతులకు కనీస మద్దతు ధర కల్పించే పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం రైతుల నుండి ఆహార, పప్పు ధాన్యాలను సేకరించి జాతీయ ఆహార భద్రతా చట్టాని కనుగుణంగా తెల్ల రేషన్‌కార్డు కలిగి దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాలకు రాయితీ ధరలకు అంది స్తున్న విషయం విదితమే. ప్రస్తుత ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం ధాన్యసేకరణకు రుణాలను తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని మంత్రి పార్థసారథి తెలిపారు.

2024-25సంవత్సరానికిగానూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ కోసం ఏపీ మార్క్‌ఫెడ్‌కు ఎన్‌సీడీసీ (నేషనల్ కో ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్) నుండి వర్కింగ్‌కేపిటల్ అసిస్టెన్స్ రూపేణా రూ.3,200కోట్ల రుణాన్ని పొందేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ప్రస్తుతం అమల్లో ఉన్న ధాన్యం కొనుగోలు విధా నంలోని లోపాలను సవరించి రైతులకు సులువైన విధా నాలను రూపొందించాల్సిన అవసరం ఉందని కేబినెట్ అభిప్రాయపడింది. కౌలు రైతులకు సులువుగా రుణాలు అందించే కొత్తవిధానం తీసుకురావాల్సిన అవసరం ఉంది. ఈ అంశంపై అధ్యయనం చేయాల్సిందిగా కేబినెట్‌కు ముఖ్యమంత్రి సూచించారు.కౌలు రైతుకార్డులు ఎలా ఇవ్వాలి..? అనేదానిపై చర్చించి త్వరలో నిర్ణయం తీసుకోనున్నా మని పార్థసారథి తెలిపారు.

### ఇతర అంశాలు

ప్రకృతి వ్యవసాయంలో అంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అంతర్జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మక గుల్బెంకియన్ అవార్డు వచ్చింది.ఇది వ్యవసాయ రంగంలో నోబెల్ ప్రైజ్‌తో సమానం. ఈ అవార్డు క్రింద రూ.9 కోట్ల రూపాయలు వచ్చింది. ఈ ప్రకృతి సేద్యాన్ని 2018లో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో 5 లక్షల హెక్టార్లతో ప్రారంభమై 10 లక్షల మంది రైతులను భాగస్వామ్యులను చేశారు. ఎలాంటి రసాయనాలు వినియోగించ కుండా చేస్తున్న ప్రకృతి సేద్యం ప్రస్తుతం 4 రెట్లు పెరిగి 2029 నాటికి 20లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో అమలు చేసేందుకు చర్య లు తీసుకుంటున్నాం. ప్రకృతి సేద్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రపంచానికి మార్గదర్శిగా నిలిచి ఆదర్శ ప్రాయం అవుతుంద ని ముఖ్య మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారని మంత్రి పార్థపారథి తెలిపారు. టేబుల్ ఎజెం డాగా మరికొన్ని అంశాలపైనా చర్చించారు. అధికారం లోకి వచ్చి నెల రోజులైన దృష్ట్యా ప్రభుత్వ పనితీరుపైనా సమీక్షించారు. ప్రజలనుంచి వస్తున్న అభిప్రాయాలపైనా సమావేశంలో చర్చించామని పార్థసారథి తెలిపారు.

చైతన్యరథం

# ‘ఇసుక’లో జోక్యం వద్దు

## మంత్రులకు స్పష్టం చేసిన సీఎం చంద్రబాబు

### ఏ విషయంపైనా తొందరపడి మాట్లాడొద్దు

### కొత్త మంత్రులు శాఖలపై పట్టు సాధించాలి



అమరావతి: ఉచిత ఇసుక రీచుల విధానంలో జోక్యం చేసుకుని చెడ్డపేరు తెచ్చుకోవద్దని మంత్రులు, ఎమ్మెల్యేలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్పష్టం చేశారు. సచివాలయంలో మంగళవారం కేబినెట్ భేటీ ముగిశాక రాజకీయ అంశాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు.అక్టోబర్ తర్వాత ఇసుక రీచులన్నీ అందుబాటులోకి వస్తాయని వివరించారు. బోట్ సొసైటీలకు కూడా అనుమతి ఇస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం 43 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక డంప్ యార్డుల్లో ఉందన్నారు. వచ్చే 3 నెలల్లో కోటి టన్నుల ఇసుక అవసరం. నదుల్లో పూడికతీత, బోట్ సొసైటీల ద్వారా 80లక్షల టన్నుల ఇసుక వస్తుంది. లోటు బడ్జెట్ ఉందని గ్రహించి మంత్రులు పనిచేయాలి. శాఖలకు సంబంధించిన అంశాలపై ప్రతినెలా సమీక్ష చేయాలి.మంత్రులు తమ శాఖల పరిస్థితిని ప్రజలకు వివరించాలి. వివాదాలు లేకుండా ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకోవాలి. రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజలకు మంచి చేయాలనే ఢిల్లీ వెళ్తున్నామని చంద్రబాబు వెల్లడించారు.

ఈ నెల 22వ తేదీ నుంచి 5 రోజులు అసెంబ్లీ సమావేశాలు జరుగుతాయి. తొలి రోజు గవర్నర్ ప్రసంగంతో సమావేశాలు ప్రారంభం అవుతాయి. శ్వేత పత్రాలపై అసెంబ్లీలో చర్చిస్తాం. ల్యాండ్ టైటిలింగ్ చట్టం రద్దు చేయాలని అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు పెడతాం. ఈ చట్టం ఎంత ప్రమాదకరమో అనే విషయంపై అసెంబ్లీలో చర్చ జరగాలి. పంటల బీమా పథకం పకడ్బందీ అమలుకు ముగ్గురు మంత్రులతో కమిటీ వేస్తాం. గత ప్రభుత్వం ప్రీమియం కట్టకుండా రైతులను మోసం చేసింది. ధాన్యం సేకరణపై కూడా చర్చ జరగాలని చంద్రబాబు అన్నారు.

### గనులు, భూ కబ్జాలపై..

గనులు, భూకబ్జా అంశంపై కమిటీ వేయాలని ఆలోచిస్తున్నాం. ఏ విషయంపై తొందరపడి మాట్లాడొద్దు. కాకినాడలో ద్వారంపూడి కుటుంబం బియ్యం అక్రమాలపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. తండ్రి పౌర సరఫరాల కార్పొరేషన్ ఛైర్మన్, కొడుకు ఎమ్మెల్యే, మరో కుమారుడు రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఛైర్మన్. ముగ్గురూ కలిసి రేషన్ బియ్యం రీసైక్లింగ్‌చేసి కిలో రూ.43కు ఎగుమతి చేశారు. దీనిపై సమగ్ర దర్యాప్తు జరగాలి. వచ్చే మంత్రివర్గం సమావేశం వరకు ఏం చేద్దాం అనే దానిపై విధివిధానాలతో రావాలి. సీనియర్ మంత్రులు కూడా కొత్త విషయాలు నేర్చు కోవాలి. నేను ఇప్పటికీ కొత్త విషయాలు నేర్చుకుంటా. నాకు తెలియని అంశాలు చాలా ఉన్నాయి. కొత్త వాళ్ళు మంత్రివర్గంలో చాలా మంది ఉన్నారు. సబ్జెక్ట్‌పై ఎప్ప టికప్పుడు అవగాహన పెంచుకోవాలి. ఎప్పటికప్పుడు శాఖలపైనా, మిగిలిన విషయాలపైనా అవగాహన పెంచుకోవాలి. ప్రజలు ఎన్నో ఆశలతో ఉన్నారు, అందుకు తగ్గట్టు మనం పనిచేయాలి. ఆగస్టు 1వ తేదీన ఇళ్ల వద్ద పింఛన్ పంపిణీలో పాల్గొందామని సీఎం చంద్రబాబు చెప్పారు.

### రాజంపేటలో నిమ్మచెట్ల నరికివేతపై

## సీఎం చంద్రబాబు సీరియస్

**- నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశం**

అమరావతి: అన్నమయ్య జిల్లా, రాజంపేట మండలం, పోలిగ్రామంలో నిమ్మచెట్ల నరికివేత ఘటనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్రంగా ఖండించారు. ఇటువంటి విష సంస్కృతిని సహించేది లేదని హెచ్చరించారు. పంట పొలాలు ధ్వంసం చేయడం, తోటలను నరికివేయడం లాంటి చర్యలను ఉపేక్షించేది లేదని అన్నారు. మంజుల అనే మహిళా రైతుకు చెందిన నిమ్మచెట్లను నరికివేసిన దుండగులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రౌడీ రాజకీయాలకు, విధ్వంస విధానాలకు పాల్పడే వారు తీరు మార్చుకోకపోతే మూల్యం చెల్లిస్తారని హెచ్చరించారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

## ప్రజలు ఛీకొట్టినా మీకు బుద్ధి రాలేదు...

- మీడియా ప్రతినిధులపై మీ భాష అభ్యంతరకరం
- అధికారం పోయినా అహంకారం తగ్గలేదు
- విజయసాయిరెడ్డి వ్యాఖ్యలను ఖండించిన నారా లోకేష్

అమరావతి: వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డికి మహిళా అధికారితో వివా హేతర సంబంధం వార్తల నేపథ్యంలో మీడియా ప్రతినిధులపై వాడిన భాషపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రెస్‌మీట్‌లో ప్రశ్నలు వేసిన మీడియా ప్రతినిధులను అరేయ్, ఒరేయ్ అంటూ



పరుష పదజాలం వాడటంపై మంగళవారం మంత్రి నారా లోకేష్ ఎక్స్ వేదికగా స్పందించారు. విజయసాయిరెడ్డి గారు... మీపై వచ్చిన ఆరోపణలపై వివరణ ఇచ్చేందుకు పెట్టిన ప్రెస్‌మీట్‌లో మీరు వాడిన భాష తీవ్ర అభ్యంతరకరంగా ఉంది. మీడియా ప్రతి నిధులను అసభ్య పదజాలంతో మీరు దూషించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా. పెద్దల సభ ప్రతినిధిగా ఉన్న మీకు తాను మంచీమర్యాదల గురించి చెప్పాల్సిన అవసరం లేదు. మీకు అధికారం పోయినా అహంకారం మాత్రం ఇంకా తగ్గలేదు. ఐదేళ్ల వైసీపీ పాలనలో మీ భాష, ప్రవర్తన, అవినీతి, అరాచకం చూసి ప్రజలు ఛీకొట్టినా ఇంకా మీకు బుద్ధి రాలేదం టూ వ్యాఖ్యానించారు.





రాష్ట్ర వ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలను విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ సచివాలయం లోని తన ఛాంబర్‌లో మంగళవారం కలిసారు. వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు, యువత, ఉద్యోగులు, వివిధ సంఘాల ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. ప్రతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలు స్వీకరించి, ఆయా సమస్యల పరిష్కారం కోసం కృషిచేస్తానని మంత్రి వారికి భరోసా ఇచ్చారు. ఆయా సమస్యలను విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపాలని సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు.









చైతన్యరథం

# పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానం తెద్దాం

- విధి, విధానాలు రూపొందించాలి
- అధికారులకు మంత్రి లోకేష్ ఆదేశం
- ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల తగ్గుదలపై మంత్రి ఆందోళన
- ఉన్నతవిద్య శాఖపై అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష



అమరావతి(చైతన్యరథం): రాష్ట్రవ్యాప్తంగా వివిధ కళాశాలల్లో చదివే విద్యార్థులకు విద్యాదీవెన, వసతి దీవెన స్థానంలో పాత ఫీజు రీయింబర్స్‌మెంట్ విధానాన్ని అమలుచేసేందుకు అవసరమైన విధివిధానాలను రూపొందించాలని అధికారులను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్నతవిద్యాశాఖ పరిధిలో నెలకొన్న సమస్యలపై మంత్రి లోకేష్ సోమవారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... విద్యాదీవెన, వసతిదీవెనకు సంబంధించి గత ప్రభుత్వం రూ.3,480 కోట్ల బకాయిలు పెట్టడంతో విద్యార్థుల సర్టిఫికెట్లు ఆయా విద్యాసంస్థల్లో నిలిచిపోయాయన్నారు. ప్రభుత్వ అనాలోచిత విధానాల కారణంగా విద్యార్థుల భవిష్యత్ అగమ్యగోచరంగా తయారైందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కళాశాలల్లో ర్యాగింగ్ నిరోధించేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేకంగా పోర్టల్ ఏర్పాటు చేయడంతో పాటు ఇంటర్నల్ కమిటీలు వేయాలని అన్నారు. ఆదేశించారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక నిబంధనలు చైతన్యం చేసేందుకు స్వచ్ఛంద సంస్థల సహకారాన్ని తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 3,220 లెక్చరర్ పోస్టుల భర్తీకి సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై సమావేశంలో చర్చించారు. న్యాయపరమైన చిక్కులు తొలగించి నోటిఫికేషన్ ద్వారా పోస్టులు భర్తీ చేసేందుకు కసరత్తు చేయాలన్నారు. రాజకీయ ప్రమేయం లేకుండా పూర్తి పారదర్శకంగా, ప్రతిభ ఆధారంగా పోస్టుల భర్తీ ప్రక్రియ ఉండాలని స్పష్టం చేశారు. యూనివర్సిటీలకు సంబంధించి అకడమిక్, ఎగ్జామినేషన్ షెడ్యూలు, క్యాలెండర్ తయారుచేసి, నిర్దిష్ట సమయంలో పరీక్షలు నిర్వహించి, ఫలితాల ప్రకటనకు చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో గత ఐదేళ్లుగా ప్రవేశాలు తగ్గిపోవడంపై మంత్రి ఆందోళన వ్యక్తంచేశారు. ఈ విషయంపై సీరియస్‌గా దృష్టిసారించి, అడ్మిషన్లు పెంపుదలకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉన్నత విద్యా సంస్థల వివరాలు, మౌలిక సదుపాయాలు, అడ్మిషన్లు, కోర్టు కేసుల వివరాలు తదితర అంశాలన్నింటినీ డ్యాష్ బోర్డులో పొందుపర్చాలన్నారు. ఇంజనీరింగ్ కళాశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ, ఫీజుల పై మీడియా ఉంచాలి. రాష్ట్రంలో ప్రైవేటు యూనివర్సిటీల పనితీరు, అప్రెంటీస్ షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రామ్‌కు కళాశాలల ఎంపిక, రాష్ట్రంలో శ్రీ పొట్టిశ్రీరాములు, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీల ఏర్పాటు వంటి అంశాలపై సమావేశంలో సమీక్షించారు. సమావేశంలో ఉన్నత విద్య కార్యదర్శి సౌరబ్ గౌర్, కాలేజీ ఎడ్యుకేషన్ కమిషనర్ పోలా భాస్కర్, ఉన్నత విద్యామండలి ఇన్‌ఛార్జి చైర్మన్ రామ్మోహనరావు, టెక్నికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ వి.నవ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ దేశాలకు ఆదర్శంగా ఏపీ ప్రకృతి వ్యవసాయం

- పోర్చుగల్ నుంచి రాష్ట్రానికి అవార్డు గర్వకారణం
- నాలుగుదేశాలకు సాంకేతిక సహకారానికి సంసిద్ధం
- 2016లో టీడీపీ హయాంలోనే రైతు సాధికార సంస్థ
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రశంసలు



అమరావతి: ప్రపంచ దేశాలకు మన రాష్ట్రంలోని ప్రకృతి వ్యవసాయం ఆదర్శంగా నిలుస్తోందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశు సంవర్థక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. దేశంలోనే మొదటిసారిగా ఏపీసీఎన్ఎఫ్ కార్యక్రమానికి వచ్చిన ప్రతిష్ఠాత్మక "గుల్బెంకియన్ ప్రైజ్ ఫర్ హ్యూమానిటీ" అవార్డును పోర్చుగల్ నుంచి అందుకున్న విషయం తెలిసిందే. 15 రాష్ట్రాలకు చాంపియన్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్‌లను పంపించి ఆక్కడ ప్రకృతి వ్యవసాయానికి నాంది పలికిన ఏపీ రైతు సాధికార సంస్థ జాతీయ వనరుల సంస్థగా కూడా గుర్తింపు పొందింది. అవార్డు అందుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్‌చైర్మన్, ప్రభుత్వ సలహాదారు టి.విజయ్ కుమార్, రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రత్యేక ముఖ్యకార్యదర్శి బుడితి రాజశేఖర్ మంగళవారం అమరావతిలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.



ఈ సందర్భంగా రైతు సాధికార సంస్థ ప్రతినిధులను అచ్చెన్నాయుడు ప్రత్యేకంగా అభినందించారు. ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాన్ని అమలు చేసేందుకు ఉత్సాహం చూపుతున్న ఇండోనేషియా, శ్రీలంక, జాంబియా, రువాండ దేశాలకు చాంపియన్ రైతులను పంపించి సాంకేతిక మద్దతును సమకూర్చేందుకు ఆర్‌వైఎస్ఎస్ సంసిద్ధం అవుతోందని తెలిపారు. 46 దేశాల ప్రతినిధులు రాష్ట్రంలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలను పరిశీలించడం గర్వకారణమని ప్రశంసించారు. ప్రకృతి వ్యవసాయంలో శాస్త్రీయతను అర్థం చేసుకునేందుకు వివిధ దేశాల ప్రతినిధులు రాష్ట్రంలో పర్యటించారని, మన రైతు సాధికార సంస్థ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 2016లో రైతు సాధికార సంస్థను ఏర్పాటు చేశారని, ప్రకృతి వ్యవసాయానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తుందని వివరించారు.

## దుర్గమ్మను దర్శించుకున్న సుజనాచౌదరి

ఆలయ అభివృద్ధి, మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష



విజయవాడ: పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే సుజనాచౌదరి మంగళవారం దుర్గా మల్లేశ్వరస్వామి అమ్మవార్ని దర్శించుకున్నారు. కార్యనిర్వహణాధికారి కె.ఎస్.రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ఈవో ప్రసాదాలు, శేషవస్త్రం, చిత్రపటం అందజేశారు. అనంతరం మహామండపం నాల్గవ అంతస్తులోని ఈవో కార్యాలయంలో ఆలయ అభివృద్ధి, మాస్టర్ ప్లాన్‌పై ఈవో రామారావు, ఆలయ అధికారులతో సమీక్షించారు. ఈవో మాస్టర్ ప్లాన్‌లో అంశాలను వివరించగా సుజనాచౌదరి పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ దుర్గగుడిలో మౌలిక వసతులు, సమస్యల పరిష్కారం, అభివృద్ధి పనులపై చర్చించినట్లు తెలిపారు. దుర్గగుడిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో మరో సమావేశంలో అర్జిత సర్వీసులు, ఇతర విషయాలపై చర్చించి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.



### నేటి నుంచి టీడీపీ కార్యాలయంలో

# అందుబాటులో మంత్రులు, నాయకులు

మంగళగిరి (చైతన్యరథం): ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో కార్యకర్తలు, నాయకుల కోసం బుధవారం నుంచి రాష్ట్ర మంత్రులు, జాతీయ నాయకులు అందుబాటులో ఉండనున్నారు. ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం మంగళవారం ఒక ప్రకటనలో షెడ్యూల్ ప్రకటించింది.

**అందుబాటులో ఉండనున్న మంత్రుల వివరాలు**

17న బుధవారం మంత్రి ఎస్.సవిత, 18న మంత్రి ఎన్.ఎం.డి.ఫరూఖ్, 19న పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, 22న గుమ్మడి సంధ్యారాణి, 23న మంత్రి కొల్లు రవీంద్ర, 24న మంత్రి అనగాని సత్యప్రసాద్, 25న మంత్రి వాసంశెట్టి సుభాష్, 26న పల్లా శ్రీనివాస్, 29న మంత్రి కొండపల్లి శ్రీనివాస్, 30న మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, 31న మంత్రి బి.సి.జనార్ధన్‌రెడ్డి అందుబాటులో ఉండనున్నారు.

**అందుబాటులో ఉండనున్న జాతీయ నాయకులు**

17న బుధవారం బొల్లినేని రామారావు (జాతీయ ఉపాధ్యక్షులు), 18న వైకుంఠం ప్రభాకర్ చౌదరి (జాతీయ ప్రధాన కార్యదర్శి), 22న కావలి ప్రతిభా భారతి (జాతీయ ఉపాధ్యక్షురాలు), 23న కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి (జాతీయ ఉపాధ్యక్షులు), 24న బీద రవిచంద్ర (జాతీయ ప్రధాన కార్యదర్శి), 25న కె.ఎస్.జవహర్ (జాతీయ ప్రధాన కార్యదర్శి), 29న పనబాక లక్ష్మి (జాతీయ ఉపాధ్యక్షురాలు), 30న కంభంపాటి రామ్మోహనరావు (జాతీయ ప్రధాన కార్యదర్శి), 31న కోలా సీతారామలక్ష్మి (పొలిట్‌బ్యూరో సభ్యులు) అందుబాటులో ఉండనున్నారు.



శాసనసభ కార్యాలయంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడిని మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసిన రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్.



# అమిత్ షాతో చంద్రబాబు భేటీ

ఢిల్లీ: కేంద్ర హోంమంత్రి అమిత్‌షాతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు భేటీ అయ్యారు. మంగళవారం రాత్రి దాదాపు గంటకుపైగా వీరి భేటీ కొనసాగింది. విభజన హామీలు, కేంద్రం నుంచి రావాల్సిన సాయంపై చర్చించినట్లు తెలిసింది. రాజకీయ అంశాలపైనా అమిత్‌షా, చంద్రబాబు మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. వైసీపీ హయాంలో జరిగిన నష్టం వివరాల రిపోర్ట్‌పై అమిత్‌షాకు చంద్రబాబు నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. జగన్ హయాంలో జరిగిన అరాచకాలపైనా హోంమంత్రికి చంద్రబాబు వివరించారు. చంద్రబాబు బుధవారం పలువురు కేంద్రమంత్రులను కలుస్తారు. కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి నిధులపై కేంద్రమంత్రులతో చంద్రబాబు చర్చించనున్నారు. కేంద్రం త్వరలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో చంద్రబాబు ఢిల్లీ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. అమిత్‌షాతో భేటీలో చంద్రబాబుతో పాటు మంత్రి పయ్యావుల, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, టీడీపీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు, ఎంపీ కేశినేని చిన్ని ఉన్నారు. అంతకు ముందు మంగళవారం సాయంత్రం గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో ఢిల్లీకి వచ్చిన చంద్రబాబుకు ఢిల్లీ ఎయిర్ పోర్ట్‌లో టీడీపీ నేత లావు శ్రీకృష్ణ దేవరాయలు, కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ తదితరులు ఘన స్వాగతం పలికారు.

# అమెరికాలో ఒక్కసారిగా వార్తల్లోకి ఉష చిలుకూరి!

- జేడీ వాన్స్‌ను ఉపాధ్యక్ష అభ్యర్థిగా ప్రకటించిన ట్రంప్
- తెలుగమ్మాయి ఉష చిలుకూరి భర్త జేడీ వాన్స్

అమెరికాలో తెలుగింటి అమ్మాయి ఉష చిలుకూరి ఒక్కసారిగా వార్తల్లో నిలిచారు. అధ్యక్ష ఎన్నికల బరిలో రిపబ్లికన్ పార్టీ తరఫున డొనాల్డ్ ట్రంప్ పోటీ చేస్తుండగా, ఆయన తరఫున వైస్ ప్రెసిడెంట్ బరిలో జేడీ వాన్స్ ఉన్నారు. జేడీ వాన్స్ భార్య ఉష చిలుకూరి వాన్స్. జేడీ వాన్స్ ఓహియో రిపబ్లికన్ సెనేటర్. మిల్వాకీలో జరిగిన పార్టీ సమావేశంలో ట్రంప్... జేడీ వాన్స్ పేరును ఉపాధ్యక్షుడిగా ప్రకటించారు.

ఉష చిలుకూరి వాన్స్ సేయిల్ పీగల్ ఏజెన్సీలో లిటిగేటర్ (న్యాయవాదిగా) పని చేస్తూ ఎన్నో కేసుల్ని పరిష్కరించారు. ఆమె యేల్ యూనివర్సిటీ నుంచి చరిత్ర పాఠ్యాంశంగా బ్యాచిలర్ డిగ్రీ, కేంబ్రిడ్జ్ నుంచి మాస్టర్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీని పొందారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తు లు జాన్ రాబర్ట్స్, బ్రెట్ కవనాగ్‌ల వద్ద ఆమె పని చేశారు. న్యాయశాస్త్ర రంగంలో విశిష్ట అనుభవాన్ని గడించారు. ఆమె తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్ నుంచి వెళ్లి అమెరికాలో స్థిరపడ్డారు. ఉష కాలిఫోర్నియాలో జన్మించారు.

ఉష చిలుకూరి యేల్ జర్నల్ ఆఫ్ లా అండ్ టెక్నాలజీ మేనేజింగ్ ఎడిటర్, ది యేల్ లా జర్నల్ ఎగ్జిక్యూటివ్ డెవలప్‌మెంట్ ఎడిటర్‌గా సేవలు అందించారు. 2014లో ఆమె డెమొక్రాటిక్ పార్టీ సభ్యురాలు. కొన్నేళ్ల క్రితం ఆ పార్టీకి రాజీనామా చేసి రిపబ్లికన్ పార్టీ సభ్యత్వం తీసుకున్నారు.

**భర్తకు రాజకీయాల్లో చేదోడుగా...**

ఉష, జేడీ వాన్స్‌లు యేల్ లా స్కూల్‌లో కలుసుకున్నారు. 2014లో కెంటకీలో పెళ్లి జరిగింది. న్యూమాన్స్ క్రైస్ట్ ప్రకారం వారి పెళ్లి హిందూ సంప్రదాయం ప్రకారం జరిగింది. వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. జేడీ వాన్స్ విజయంలో ఉష పాత్ర ఎంతో ఉంది. భర్త తరువాత రాజకీయ కార్యక్రమాలకు వెళ్లేలా ప్రోత్సహించేవారు.

ఆయనతో కలిసి వెళ్లేవారు. భర్త తీసుకునే రాజకీయ నిర్ణయాలకు మద్దతు ప్రకటించేవారు. సూచనలు చేసేవారు. జేడీ వాన్స్ 2016లో ఓహియో సెనేటర్‌గా పోటీ చేసినప్పుడు ఉష విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో ట్రంప్ తమ పార్టీ ఉపాధ్యక్ష పదవికి జేడీ వాన్స్‌ను ఎంపిక చేసుకున్నారు. గ్లోబల్ మీడియా వేదికగా ఆయన అభ్యర్థిత్వాన్ని ప్రకటించారు.

**భారత్‌తో సంబంధాలు మెరుగుపరచడంలో సహకారం**

ఉష వాన్స్ అత్యంత నిష్ణాతురాలైన న్యాయవాది అని అమెరికాకు చెందిన గ్లోబల్ రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్ ఒకరు తెలిపారు. ఆమెకు భారతదేశం గురించి, సంస్కృతి, సంప్రదాయాల గురించి బాగా తెలుసునన్నారు. అమెరికా-భారత్ మధ్య సంబంధాలను మరింత ముందుకు తీసుకువెళ్లడంలో ఆమె తన భర్తకు సహాయపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉష, వాన్స్ దృఢమైన విశ్వాసాలు కలిగిన వ్యక్తులని అన్నారు.

**మంచి తల్లిదండ్రులు.. మంచి భర్త!**

ఆయన (జేడీ వాన్స్) ఎంత కష్టపడుతున్నారో... తను కోసం ఎంతగా ఆలోచిస్తారో ప్రజలు అర్థం చేసుకుంటారని ఉష అభిప్రాయపడ్డారు. ఆయన ఎప్పుడూ పెద్దగా పని చేయడానికి ప్రయత్నిస్తున్నారు. తాను హిందూ కుటుంబంలో పుట్టానని... తన తల్లిదండ్రులను ఆ విశ్వాసం మంచి తల్లిదండ్రులుగా చేసిందన్నారు. జేడీ వాన్స్ కూడా ఏదో చేయాలనే తపనతో ఉన్నట్లుగా తనకు అనిపించిందని, అతని దారి సరైనది అనిపించిందని, అందుకే అండగా నిలబడ్డానన్నారు.

జేడీ వాన్స్ ఓహియోలోని మిడిల్‌టౌన్‌లో జన్మించారు. కఠినమైన ఆర్థిక పరిస్థితుల మధ్య పెరిగారు. వాన్స్ తండ్రి చిన్నప్పుడే వారిని వదిలి వెళ్లిపోయారు. తల్లి మాదకద్రవ్యాల అలవాటుతో పోరాడింది. దీంతో జేడీ వాన్స్ తాతయ్య వద్ద పెరిగారు.



### మైనర్ బాలిక హత్యాచారం కేసు ఐదుగురు నిందితులు అరెస్ట్

- మృతదేహానికి తాడుతో రాయి కట్టి కృష్ణానదిలో పడేశారు
- నదిలో పెద్దఎత్తున గాలింపు
- వెల్లడించిన నంద్యాల ఎస్పీ



పగిడ్యాల: నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం ముచ్చుమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ బాలిక అదృశ్యం కేసులో ఐదుగురు నిందితులను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ అధిరాజ్‌సింగ్ రాణా తెలిపారు. ఈనెల 7న అదృశ్యమైన బాలిక ముచ్చుమర్రి గ్రామానికి చెందిన ముగ్గురు బాలురు మాయమాటలు చెప్పి ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం సమీపాన ఉన్న ఆలయం వద్దకు తీసుకెళ్లారు. అనంతరం గ్యాంగ్ రేప్ చేసి, హత్యచేసి నిందితులు ఆ తర్వాత ఒకరి నుంచి ఇంకొకరు తీసుకొచ్చి కేసీ కెనాల్ వద్ద దాచారు.

ఈ విషయాన్ని బాలుడు తల్లిదండ్రులకు చెప్పడంతో వారు అదే రోజు రాత్రి శవాన్ని అక్కడి నుంచి వనముల మీదుగా కృష్ణానదిలో పుట్టిలో తీసుకెళ్లి తాడుతో రాయిని కట్టి నీటిలో పడేశారు. ఈ విషయాన్ని బాలుడి తండ్రి, పెదనాన్న చెప్పడంతో ఐదుగురిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు. బాలిక మృతదేహం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయన్నారు. గజ ఈతగాళ్లు, ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ టీములు, 6 స్పెషల్ పార్టీ బృందాలు, డాగ్ స్క్వాడ్, డ్రోన్ కెమెరాలు, టెక్నికల్ టీములను రంగంలోకి దింపి గాలింపు చేపట్టామని వివరించారు.

# సుప్రీంకోర్టుకు ఇద్దరు కొత్త జడ్జిల నియామకం

- ఎన్.కోటీశ్వర్ సింగ్, ఆర్.మహదేవన్‌ల భర్తీకి రాష్ట్రపతి ఆమోదం
- ఎక్స్ వేదికగా వెల్లడించిన కేంద్ర న్యాయ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్
- మణిపూర్ నుంచి తొలి వ్యక్తిగా చరిత్ర సృష్టించిన కోటీశ్వర్‌సింగ్

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టుకు కొత్త జడ్జిలుగా జస్టిస్ ఎన్.కోటీశ్వర్‌సింగ్, జస్టిస్ ఆర్.మహదేవన్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదముద్ర వేశారు. ఈ విషయాన్ని న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని సంప్రదించిన అనంతరం నియమించామని పేర్కొన్నారు. కాగా వీరిద్దరికీ పదోన్నతి కల్పించాలని జూలై 11న సుప్రీంకోర్టు కొలీజియం సిఫారసు చేసింది. దీనికి ప్రభుత్వం ఆమోదం కూడా తెలిపింది. కొత్తగా చేరిన ఇద్దరు జడ్జీలతో కలుపుకుని సుప్రీంకోర్టులో ప్రధాన



న్యాయమూర్తి సహా మొత్తం జడ్జిల సంఖ్య 34కు చేరింది.

**మణిపూర్ నుంచి తొలి సుప్రీం జడ్జిగా కోటీశ్వర్‌సింగ్**

ప్రస్తుతం జమ్మూకశ్మీర్, లడఖ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్ మణిపూర్ నుంచి సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి పొందిన మొదటి వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. మణిపూర్ మొదటి అడ్వకేట్ జనరల్ ఎన్.ఇబోటోంబి సింగ్ కుమారుడే కోటీశ్వర్ సింగ్. ఢిల్లీ విశ్వవిద్యాలయం పరిధిలోని కిరోరి మాల్ కాలేజ్ అండ్ క్యాంపస్ లా సెంటర్‌లో న్యాయశాస్త్రం చదివారు. 1986లో న్యాయవాదిగా కెరియర్ మొదలుపెట్టారు. జడ్జిగా పదోన్నతి పొందడానికి ముందు మణిపూర్ అడ్వకేట్ జనరల్‌గా కూడా విధులు నిర్వర్తించారు. గౌహతి హైకోర్టు, మణిపూర్ హైకోర్టుల్లో పనిచేశారు.

**9 వేలకు పైగా కేసులు వాదించిన జస్టిస్ మహదేవన్**

జస్టిస్ మహదేవన్ విషయానికి వస్తే ప్రస్తుతం ఆయన మద్రాసు హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా ఉన్నారు. చెన్నైలో జన్మించిన ఆయన మద్రాసు లా కాలేజీలో చదువుకున్నారు. న్యాయవాదిగా 9,000కు పైగా కేసులు వాదించారు. తమిళనాడు ప్రభుత్వానికి అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్‌గా(పన్నులు), మద్రాసు హైకోర్టులో భారత ప్రభుత్వానికి అడిషనల్ సెంట్రల్ గవర్నమెంట్ స్టాండింగ్ కౌన్సెల్‌గా, సీనియర్ ప్యానెల్ న్యాయవాదిగా కూడా పనిచేశారు. 2013లో మద్రాసు హైకోర్టు న్యాయమూర్తిగా ఆయనకు ప్రమోషన్ వచ్చింది.

# టీటీడీ జేఈవోగా వెంకయ్య చౌదరి నియామకం

అమరావతి: తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నూతన జేఈవోగా నియమితులైన వెంకయ్య చౌదరి నియమితులయ్యారు. ఆయన 2005 బ్యాచ్ ఐఆర్‌టీఎస్ అధికారి. వెంకయ్య చౌదరిని డిప్యూటేషన్ పై పంపాలన్న రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తికి కేంద్రం ఆమోదం తెలిపింది. దీంతో ఆయన డిప్యుటేషన్ పై ఏపీలో మూడేళ్ల పాటు పనిచేయనున్నారు. ఆయన గతంలో ఏపీ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ, ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డ్ వైస్ చైర్మన్, ఎండీగా పనిచేశారు.

**ఏపీకి ఐపీఎస్ అధికారి రవికృష్ణ**

అటు, 2006 బ్యాచ్ ఐపీఎస్ అధికారి ఆకె రవికృష్ణను కూడా కేంద్రం ఏపీకి పంపించింది. రవికృష్ణ ప్రస్తుతం కేంద్ర ఇంటెలిజెన్స్ బ్యూరోలో డిప్యూటీ డైరెక్టర్ గా ఉన్నారు. ఆకె రవికృష్ణ గతంలో కర్నూలు జిల్లా ఎస్పీగా వ్యవహరించారు.

**రాజమౌళి డిప్యుటేషన్‌కు అంగీకారం**

ఉత్తరప్రదేశ్ క్యాడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారి ఏవీ రాజమౌళి కూడా ఏపీకి రానున్నారు. రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు ఆయనను డిప్యుటేషన్‌పై ఏపీకి పంపించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. రాజమౌళి 2014-19 మధ్య ఏపీ సీఎంవోలో పనిచేశారు.

పుణ్యభూమి నా దేశం నమో నమామి

చైతన్యరథం

## సంపాదకీయం

# శ్వేతపత్ర శరాఘాతం!

ఐదేళ్ల జగన్ ఏలుబడి పూర్తిగా అంధేర్... ప్రజాపాలనకు అర్థాలు మారిపోయాయి. అక్రమ అసమర్థ పాలనతో రాష్ట్రాన్ని విధ్వంసం పాల్జేసిన జగన్ పార్టీ.. కూటమి పాలనా దక్షతపై ప్రశ్నలు సంధిస్తున్న సందర్భానికి తగిన సాధన జగ్ వైసీపీ నాయకులకు మరల్చుకోవాలని రాష్ట్ర ప్రజలు.. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో జగన్ మాడు పగలకొట్టారు. ప్రతిపక్ష హోదాకూ అర్హుడుకూడా కాని పాతాళానికి తొక్కేశారు. అయినా పంతం బుద్ధి వైసీపీ -కూటమి సర్కారుపై విషంగక్కుతూనే ఉంది. తన పోడికే వాస్తవాలను వక్రీకరిస్తూ చెప్పుకుంటూ.. ప్రజల నమ్మకుతున్నారన్న భ్రమల్లోనే బతికేస్తోంది. ఓటమి తరువాత -ప్రజల తరపు పోరాటం చేసేందుకూ అందుబాటులో అధమ పాలకుడు రాష్ట్రానికి మారాలా కాలంగడుపుతుంటే.. కూటమి పాలనాదక్షతపై విమర్శలు చేసే అర్హత వైసీపీకి లేదు. రాష్ట్రానికి జరిగిన నష్టంపై జగన్ అసమర్థ పాలనా నిర్వాకాన్ని సంపూర్ణంగా ప్రజల ముందుంచేందుకు కొత్త ముఖ్యమంత్రి చంద్రబాబు సాహసించిన శ్వేతపత్రాలు ఇప్పుడు కళ్లకు కడుతున్నాయి. గత ప్రభుత్వం ఎలా దెబ్బతీసిందో వివరించి, ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ముఖ్యమంత్రి చేస్తున్న ప్రయత్నాలే -శ్వేతపత్రాలు! విధ్వంసానికి ఉపక్రమించిన వ్యవస్థలు ఎలా కుప్పకూలాయో సమగ్రంగా వివరిస్తున్న కూటమి సర్కారు విడుదల చేస్తున్న వరుస శ్వేతపత్రాలు విస్మయం కలిగిస్తున్నాయి. లక్షల కోట్ల ప్రజాధనాన్ని వైసీపీ లూటీ చేసిందంటూ ఎన్నికల ప్రచార సమయంలో ఆరోపించిన చంద్రబాబు -ఆ వాస్తవాలను ఇప్పుడు ప్రజలముందుంచుతున్నారు. వైసీపీ దోపిడీపై ప్రజల్లో సాగే విస్తృత చర్చ -పరిపాలన మార్గాన్ని సూచిస్తుందన్నది చంద్రబాబు విశ్వాసం కూడా!

ప్రజలు గెలవాలి. రాష్ట్రం నిలవాలి -అన్నది చంద్రబాబు నినాదం. ప్రజలు 93% కూటమిని గొప్ప స్థాయిలో గెలిపించారు. ఇప్పుడు రాష్ట్రాన్ని నిలబెట్టే ప్రజా ప్రభుత్వంగా కూటమి గెలవాలి. సమర్థ పాలనతోనే దేశంలో మెరుగైన ప్రమాణాలు అందుకోవాలని చెప్పే చంద్రబాబు.. వాస్తవాలకూడా తెలియాలనే సంకల్పంతో శ్వేతపత్రాలతో వివరిస్తున్నారు. రాష్ట్రానికి జగన్ సర్కారు చేసిన కీడుపై ఏడు శ్వేతపత్రాలు విడుదల చేస్తానని ముందే ప్రకటించిన ముఖ్యమంత్రి -ఇప్పటి వరకూ ప్రకటించిన శ్వేతపత్రాలు నాలుగు! పోలవరం సహా జగన్ సర్కారు నిర్వాకం చేసిన వైసీపీ.. రాష్ట్రానికి భారీ నష్టం మిగిల్చిందంటూ తొలి శ్వేతపత్రం విడుదల చేశారు. గత ఐదేళ్లలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనుల తిరోగమన రాష్ట్ర ప్రజల ముందుంచిన చంద్రబాబు -జగన్ సర్కారు నిర్లక్ష్యంతో పోలవరం ధ్వంసం జాతి విపత్తుగా చర్చగా అభివర్ణించారు. జగన్ మూర్ఖత్వం కారణంగా డయాఫ్రమ్ వాల్, కాఫర్ డ్యామ్‌లు దెబ్బతినడమే కాదు, భారీగా పరిహారం చెల్లించాల్సిన పరిస్థితి వచ్చిందని చంద్రబాబు వివరించారు. శ్వేతపత్రం లెక్కల ప్రకారం -ఐదేళ్లలో అన్ని విధాలా పోలవరానికి సంభవించిన నష్టం రూ.4000 కోట్లు!

మలి శ్వేతపత్రాన్ని -ప్రజా రాజధాని అమరావతిపై విడుదల చేశారు. ప్రపంచ స్థాయిలో ఏపీకి ప్రత్యేక రాజధాని నిర్మాణం సంకల్పంతో మొదలుపెట్టిన అమరావతి స్వప్నాన్ని -జగన్ అహంకారంతో సర్వనాశనం చేశాడు. జగనేస్తున్న శ్వేతపత్ర సారాంశం. రైతుల త్యాగాలు, రాష్ట్ర ప్రభుత్వ ఐదేళ్ల శ్రమని గంగలో కలిపేసిన జగన్ -రాష్ట్రానికి దక్కిందేమిటని నష్టాన్నే మిగిల్చాడు. కొత్త రాష్ట్రం తేరుకోవడానికి వినియోగించాల్సిన విలువైన కాలాన్ని వృథాచేసి -ప్రపంచ పటంపై రాజధానిలేని రాష్ట్రంగా ఏపీని నిలబెట్టిన క్రెడిట్ జగన్. రాజధాని పైప్రతీ పౌరులూ ముందుకొచ్చిన రాష్ట్రం.. అహంకారి విధ్వంస నిర్ణయాల కారణంగా పౌరుల మనుగడే ప్రశ్నార్థకమైన నష్టం. తిరిగి నుంచే బంగారు భవిష్యత్తు నావ పయనమని శ్వేతపత్రంలో ప్రకటించిన చంద్రబాబు -సంపద సృష్టి, ఉపాధి కల్పన, పేదరిక నిర్మూలన లక్ష్యంగా అమరావతిని పూర్తి చేస్తామని ప్రకటించడం ఉపశమనం! విద్యుత్ రంగంపై మూడో శ్వేతపత్రం విడుదల చేసిన చంద్రబాబు -ఐదేళ్లలో విద్యుత్ రంగాన్ని అంధకారం చేసిందని వివరించారు. తన హయాంలో మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీ -జగన్ హయాంలో అప్పుల బాటన పడిందన్నది శ్వేతపత్ర సారాంశం. జగన్ హయాంలో ప్రజలపై రూ.32,166 కోట్ల చార్జీల భారం మోపారని, రూ.49,596 కోట్ల అప్పులు చేశారని... జగన్ అసమర్థ పాలనతో విద్యుత్ రంగం 47,741 కోట్ల నష్టపోయింది. ప్రజలకు, ప్రభుత్వానికి కలిపి దాదాపు రూ.1,29,503 కోట్ల నష్టం వాటిల్లింది. ఇక -నాల్గవ శ్వేతపత్రంలో భూములు, గనులు, ఖనిజాల్ని వనరుల దోపిడీని వివరించారు. సహజవనరులను దోపిడీ చేయని లేదు. రూ.19,137 కోట్ల ప్రభుత్వానికి నష్టం వాటిల్లిందన్న ప్రాథమిక అంచనాగా తేల్చారు. వాస్తవ లెక్కలు పూర్తయితేనే రూ.30వేల కోట్లకుపైనే ఉంటాయన్నది ముఖ్యమంత్రి మాట. శరాఘాతాలంటి శ్వేతపత్రాలకు సమాధానాల్లేక అల్లాడుతూ.. సమాధానం తెలియని దిక్కుల్లో వైసీపీకి ఏడ్పు. లక్షల కోట్ల రాష్ట్ర సంపద కొల్లగొట్టి, నష్టం చేకూర్చిన వైసీపీకి ఎలాంటి శిక్ష వేయాలన్నది ప్రజలే తేల్చాలి!

## మాటకు మాట





**నా అంత అనుభవజ్ఞుడు లేడని సీఎం చంద్రబాబు గొప్పలు చెప్పుకుంటున్నారు: పేర్ని నాని**

జానుపేదేం: చెప్పావు బాస్.. తప్పుదే మా అంత వెధవల్లి లేరని వైసీపీ నేతలే దేశంలో చెప్పుకుంటున్నప్పుడు.. అభివృద్ధి సాధించిన అనుభవజ్ఞులు -తమదారి తరాల ప్రజలకు నాలుగు మంచిమాటలు చెప్పడం తప్పుగాదు. ముందు వినడం ఆపేసి.. దీక్షిత అనుసరించడానికి.. మరిదికి అదిరించడానికి ట్రై చేయండి.

**పేనా: రాష్ట్రంలో కూటమి పాలన వచ్చిన 35 రోజుల్లో చంద్రబాబు ఏం అద్భుతాలు చేశారో చెప్పాలి?**

జా.సే: 35 రోజుల్లో 350 రోజుల పాలన సాగింది. చంద్రబాబు అడుగులో అడుగేసుకుంటూ రా.. రాష్ట్రానికి విశ్వరూపం చూపించావటంటి, ట్రై చెయ్!

**పేనా: జగన్‌ను దూషించడం తప్ప ఒక్క పని చేయలేదు.**

జా.సే: గొప్పవాళ్లతో పోల్చిందుకోదగ్గినా స్థాయి ఉండాలి. పదకొండు సీట్లొచ్చినోళ్లు కూడా పెద్ద మాటలు మాట్లాడితే ఎలా?

పేనా: ఎన్నికల్లో చంద్రబాబు మాటలు కోటలు దాటాయి..

జా.సే: చేతలు శిఖరాలు చేరుతున్నాయి. కళ్లు తెరు బాసూ..!

బాబు సంకల్పం.. సమున్నత ఆశయం..

# రాజధాని అమరావతి

మూర్ఖపు చర్యలతో, దురహంకారపూరితంతో రాజధాని అమరావతిని విధ్వంసం చేసి ఐదు కోట్ల ఆంధ్రులకు తీరని ద్రోహం చేశాడు జగన్‌రెడ్డి. రాష్ట్రాభివృద్ధికి, ఉద్యోగ ఉపాధి అవకాశాలకు కారణం కావాల్సిన అమరావతిని సర్వనాశనం చేశాడు జగన్. రాజధాని నగరానికి మళ్లీ జీవంపోసే ప్రణాళికా కర్తవ్యాన్ని చంద్రబాబు తన భుజస్కంధాలపై వేసుకున్నారు. నేడు చరిత్రలో జగన్‌లాంటి విధ్వంసక వ్యక్తులుండటం దురదృష్టకరం. తన వంకపనులతో రాజధాని నిరాశకు పాల్పడ్డారు. చంద్రబాబుపై అక్కసుతో అమరావతికి కాలయముడయ్యాడు జగన్‌రెడ్డి. ఏ రాష్ట్రానికి, దేశానికైనా రాజధాని శిరోభాగం. మనదేమిటో, ఏం కావాలనుకుంటున్నామో, మన ప్రస్థానమేమిటో రాజధాని ప్రతిఫలిస్తుంది. సర్వతోముఖాభివృద్ధికి, రాష్ట్ర వికాసానికి ప్రాతినిధ్యం వహించేది ఆర్థిక సాంస్కృతిక వ్యవస్థలో కీలకపాత్ర పోషించేలా, ప్రజలు ప్రభుత్వ పరస్పర సహకారంతో ప్రజారాజధాని పరిఢవిల్లుతుందని 2014 సెప్టెంబర్‌లో అసెంబ్లీ సాక్షిగా సీఎం చంద్రబాబు ప్రకటించారు. రాష్ట్రంలో పుష్కలంగా వనరులున్నాయి. తిరిగిలేవలన్న మానవ వనరులు, ప్రజలను సముదాయాల నుంచి పెట్టుబడులతో ఆర్థికాభివృద్ధి వాతావరణం ఉంది. కానీ జగన్ దాయాదీయ పైశాచిక ప్రకోపం రాష్ట్రాభివృద్ధికి శరాఘాతమైంది. రాష్ట్రానికి మధ్యన ఉంది అమరావతి. కృష్ణా -గుంటూరు రెండు జిల్లాల మధ్య రాజధాని ఉండాలని ఎక్కువ మంది ప్రజలు కోరుకున్నారు. ప్రపంచంలోనే ఎక్కడా లేనివిధంగా 34వేల ఎకరాలను రైతులు ముందుకొచ్చి భూసమీకరణ పెద్ద చరిత్ర. జగన్ కూడా అసెంబ్లీ సాక్షిగా రాష్ట్రమధ్యలో రాజధాని ఉండాలని, నేను ఇక్కడే ఇల్లు కట్టుకున్నా.. చంద్రబాబు ఇల్లు కట్టుకోలేదని దీనులు చెప్పిన పెద్ద మనిషి, తర్వాత మాటమార్చి అమరావతికి మరణ శాసనం రాశారు. దేశంలోనే స్మార్ట్ సిటీగా, ప్రపంచస్థాయి నగరంగా, ఆర్థిక రాజధానిగా అమరావతి నిర్మాణానికి ప్రణాళిక రూపొందించారు. పర్యటకులతోపాటు ఉద్యోగాల కల్పన కేంద్రంగా నిర్ణయించారు. అందుకు అనుగుణంగా అమరావతి బ్లూప్రింట్ రూపొందించారు చంద్రబాబు. పర్యటకులతోపాటు ఉద్యోగాల కల్పన కేంద్రంగా నిర్ణయించారు. రూ.51,687 కోట్లతో రాజధాని నిర్మాణానికి అంచనావేసి రూ.41,170 కోట్లకు టెండర్లు పిలిచారు. అప్పటి వరకు జరిగిన నిర్మాణాలకుగాను రూ.4,318 కోట్ల బిల్లులు చెల్లించారు. ఇంకా రూ.1,268 కోట్ల బిల్లులకి పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం. జగన్ అధికారంలోకి రాగానే రాజధానిలో మొదలైన అన్ని నిర్మాణాలను మధ్యలోనే నిలిపేసి, కళ్లల్లో నిప్పులు పోసుకున్నారు. వ్యవసాయ కూలీలకు అందించాల్సిన పెన్షన్లు, రైతులకు ఇవ్వాల్సిన కౌలు నిలిపేశారు. మాస్టర్ ప్లాన్ రద్దు చేశారు. రూ.వెయ్యి కోట్ల గ్రాంట్ రాకుండా కేంద్రానికి తప్పుడు నివేదికలు చేశారు. 14 ఎకరాల్లో 12 అంతస్తులతో నిర్మాణం తలపెట్టిన హైకోర్టు వెబ్‌సైట్ నాశనం చేశారు. రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీసేలా విధ్వంసం చేపట్టారు. దీనిపాటి ఉపాధికి కూడా పక్క రాష్ట్రానికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. అన్ని రంగాలు రివర్స్ అయ్యాయి. హైకోర్టు, హెచ్ఓడీ, సచివాలయాలకు సంబంధించిన ఐకానిక్ భవనాల పునాదులను ధ్వంసం చేశారు.

జరిగిపోయిన విధ్వంసమును జగన్‌రెడ్డి చరిత్రలో ప్రాంతం నుంచే భావితరాల బంగారు భవిష్యత్తుకు బాటలు వెయ్యాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు. రాజధాని ఏ ఒక్కరి కోసమో కాదు. ఉపాధి కల్పన, సంపద సృష్టి, పేదరిక నిర్మూలన అమరావతి వల్లే సాధ్యమవుతుంది. రాష్ట్రంలో 175 నియోజకవర్గాల వారికి ఉద్యోగాల కల్పన జరుగుతుంది. రాజధాని పునర్నిర్మాణంపై కేంద్ర సహాయంతో ప్రతి తెలుగువాడి గర్వంగా ప్రపంచస్థాయి నగరంగా గత మాస్టర్ ప్లాన్ ప్రకారం నిర్మాణాల కొనసాగించేందుకు చంద్రబాబు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. చంద్రబాబు అకర్షణ శక్తికి రాజధాని భూముల సేకరణకు మించి వేరే దాఖలు అక్కరలేదు. రాజధాని భూసేకరణకు చంద్రబాబు అనుసరించిన ల్యాండ్ పూలింగ్ విధానం దేశానికే ఆదర్శమని విదేశీ ఆర్థిక నిపుణులు బ్రాడ్ స్యామ్యూయల్ అన్నారు. ప్రపంచంలోనే మొదటిసారి 34 వేల ఎకరాలను రైతులు స్వచ్ఛందంగా ల్యాండ్ పూలింగ్ ప్రాతిపదికన ఇచ్చిన ఘనత అమరావతి రైతులకే దక్కింది. భూసమీకరణ విధానాన్ని అనుసరించేందుకు మహారాష్ట్ర తదితర రాష్ట్రాలు అధ్యయనం చెయ్యడం, దేశ విదేశీ ఆర్థిక నిపుణులు ప్రశంసించడం చంద్రబాబు విజన్‌కు గర్వకారణం. దేశంలోని అన్నదాతలు స్వచ్ఛందంగా చేసిన త్యాగాల్ని చరిత్రగా రేపే మహానగరం అమరావతి ఒక్కటే. మహానగర నిర్మాణానికి పునాది రాళ్లు, దేవతల మహిమాన్వితానికి కాంతిబిందువులు వేసిన రైతుల ఆశయాల సాధనకు ప్రజలు భుజం కలపాలి. రాష్ట్రానికి రాజధాని నిర్మించుకోవడం ఆత్మగౌరవం. అందుకే, ప్రణాళిక ప్రకారం రాజధాని నిర్మించలేని అవకాశం అందరికీ రాదు. అటువంటి అవకాశం మనకు వచ్చింది. అంతర్జాతీయస్థాయిలో అత్యంత ఆధునికంగా నిర్మించిన నగరాల సరసన నిలిచే విధంగా నిర్మించబోతున్నారు చంద్రబాబు. వివిధ అంశాలకు సంబంధించి 9 నగరాలు నిర్మించనున్నారు. 9 నగరాలు నిర్మాణం పూర్తయితే మహానగరంగా రూపుదిద్దుకోనుంది. రాజధాని అంటే కేవలం పరిపాలనకే పరిమితం కాకుండా ఆర్థిక, సామాజిక, విద్య, వైద్యం, పరిశోధన, పర్యాటకం, ఆతిథ్యం, కళలు, సాంస్కృతిక, వాణిజ్య, సాంకేతిక కార్యకలాపాలకు ముఖ్యకేంద్రంగా నిలవాలన్నది సీఎం చంద్రబాబు ఆశయం. కొత్త రాజధాని ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే సజీవ నగరం. భావితరాల భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రపంచస్థాయి ప్రమాణాలతో నిర్మించాల్సిన నగరం. ప్రపంచవ్యాప్తంగా నిపుణులకు, విద్యార్థులకు, ప్రపంచ పర్యాటకులకు గమ్యస్థానంగా ఉండాల్సిన నగరం. అన్ని వర్గాలకు నివాసయోగ్యమైన, అన్ని వసతులున్న అత్యద్భుత హరితనగరం, సుపరిపాలన, సాంకేతిక అద్భుతంగా ఉండాల్సిన నగరం. ఉపాధి అవకాశాలకు వేదికగా నిలవాల్సిన నగరం, రాబోయే 50 సంవత్సరాల అవసరాలకు సరిపోయేలా వేగంగా నగరంగా రూపుదిద్దుకోనుంది. రాజధాని కేవలం పరిపాలనా రాజధానిగా కాకుండా బ్రైన్‌సిటీగా ఉండాలి. ప్రతి తెలుగువాడు గర్వంగా తలెత్తుకునేలా ప్రపంచస్థాయిలో ఆంధ్రప్రదేశ్ రాజధాని నిర్మించాలని సీఎం చంద్రబాబు తపనపడుతున్నారు.

ఐదేళ్ల సుదీర్ఘకాలం తర్వాత అమరావతి రాజధాని నిర్మాణపనులు వేగవంతమయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అమరావతికి మళ్లీ కళ వచ్చింది. సీఎం చంద్రబాబు పోలవరం ప్రాజెక్టు తర్వాత రెండో పర్యటన అమరావతి రాజధానిలో పర్యటించారు. గత ఐదేళ్లలో అమరావతిలో జరిగిన విధ్వంసాన్ని, ఆగిన పనులను, భవనాల నిర్మాణపనులను పరిశీలించిన చంద్రబాబు, పనులు వేగవంతం చేయడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను మంత్రులను రావాలని ఆదేశించారు. రాజధాని అమరావతిలో చేపట్టనున్న ప్రభుత్వ కాంప్లెక్స్ భవనాల పోటీపై వేస్తూ సీఆర్‌డీఏ నోటిఫికేషన్ జారీ చేసింది. మాస్టర్ ప్లాన్‌కి అనుగుణంగా అమరావతిలో ప్రభుత్వ కాంప్లెక్స్ భవనాలకు 1575 ఎకరాల ప్రాంతాన్ని సీఆర్‌డీఏ పోటీపై చేసింది. జోనింగ్ నిబంధనల ప్రకారం ఈ భూమిని పోటీపై చేస్తున్నట్టు సీఆర్‌డీఏ చట్టం సెక్షన్-39 ప్రకారం ఈ బహిరంగ ప్రకటన జారీ చేసారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత కేంద్ర సంస్థలు ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి క్యూ కడుతున్నాయి. గతంలో భూ కేటాయింపులు పొందిన సంస్థలు ఒక్కొక్కటిగా వస్తుండగా కేంద్ర సంస్థలు కూడా అమరావతి బాట పడుతున్నాయి. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే అమరావతి రాజధానిలో మొత్తం 132 సంస్థలకు భూ కేటాయింపులు జరిపారు. వీటిలో కేంద్ర సంస్థలు 45 వరకూ ఉన్నాయి. కూటమి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడంతో 40 సంస్థలు మళ్లీ సీఆర్‌డీఏ అధికారులను సంప్రదిస్తున్నట్లు, అమరావతిలో తమకు కేటాయించిన భూముల్లో కార్యాలయాల నిర్మాణకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. ■

-నీరుకొండ ప్రసాద్

అమరావతి నిర్మాణం పూర్తయితే ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు స్వర్గధామంగా భాసిల్లేది. అమరావతి అంటే అజరామరమైన నగరం. పురాణేతిహాసాలలో దేవేంద్రుని రాజధానిగా అభివర్ణించబడ్డ నగరం. క్రీస్తు పూర్వమే భారత ఖండంలో మహిమాన్విత రాజధానిగా వెలుగొందిన నగరం. శ్రీ ముఖ శాతకర్ణి నుంచి యజ్ఞశ్రీ శాతకర్ణి వరకు 4 శతాబ్దాలు అప్రతిహతంగా గాంధారం నుంచి కృష్ణాతీరం వరకు విస్తరించిన సామ్రాజ్యానికి రాజధాని నగరం. గౌతమ బుద్ధుని పాదస్పర్శతో పునీతమైన నగరం. ఆచార్య నాగార్జునుడు వంటి అనేకమంది పండితుల జ్ఞానమై తిరగాడిన చరిత్రతో వర్ధిల్లిన నగరం. పవిత్ర బౌద్ధ క్షేత్రాలు రెండింటికీ నిలయంగా అలరారిన పవిత్రమైన నగరం. మన ప్రజలు గత వైభవాన్ని చాటిచెప్పే అమరావతి పేరుకు రాజధానికి పెట్టి చరిత్ర నుంచి స్ఫూర్తి పొందడమే అత్యంత అద్భుతమైన ప్రజారాజధాని నగరంగా అమరావతిని తీర్చిదిద్దాలన్నది సీఎం చంద్రబాబు ఆశయం.



ఏపీ పెన్షన్ దారుల సంఘం సభ్యులు ఏపీలో అన్న క్యాంటీన్ల కు రూ.2 లక్షల విరాళం అందించారు. ఈ మేరకు సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడుకు కలిసి చెక్కు అందించారు.





అమరావతిలోని సచివాలయంలో రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ను విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబు, ఏపీ సీఐడీ చీఫ్ రవిశంకర్ అయ్యన్నార్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

# మదన్‌కు విజయసాయిరెడ్డి డబ్బు ఎందుకిచ్చాడు?

- విశాఖలో శాంతితో ఏమేం పనులు చేయించుకున్నారు?
- సంబంధం లేకుంటే డీఎన్ఏ టెస్టుకు ఎందుకు వెనుకాడుతున్నాడు
- మదన్ వ్యాఖ్యలపై విజిలెన్స్ లేదా సీబీఐతో విచారణ జరిపించాలి
- రెండు లాఠీ దెబ్బలు పడితే నిజాలు వాటంతటవే బయటకు వస్తాయి
- టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి



నెల్లూరు(చైతన్యరథం): విజయసాయిరెడ్డి, శాంతి వ్యవహారంపై టీడీపీ అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి స్పందించారు. మంగళవారం నెల్లూరు టీడీపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ శాంతి భర్త మదన్‌మోహన్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. మదన్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి కాబట్టి కేంద్ర విజిలెన్స్ శాఖ రంగంలోకి దిగి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మదన్, హైదరాబాద్‌లో విజయసాయి ఇంటికి వెళ్లారా..లేదా? అక్కడి నుంచి వైజాగ్ వచ్చారా.. లేదా? అనే దానిపై గూగుల్ లొకేషన్ తీయాలని డిమాండ్ చేశారు. విజయసాయిరెడ్డి ఆమెకు ఎందుకు డబ్బులు ఇచ్చారు. విశాఖలో ఏమేం పనులు చేయించుకున్నారు? ఏ భూములు కొల్లేశారు? అనే విషయాలపై విచారణ చేస్తే బయటకు వస్తాయని తెలిపారు. అందుకే విజిలెన్స్ విచారణ జరగాలని న్యాయని చెప్పారు. "విశాఖను దోచుకున్నది విజయసాయిరెడ్డేనని శాంతితో అర్థమైపోయింది. ఒక పార్లమెంటు సభ్యుడు తనకు రూ.1.60 కోట్లు ఇచ్చారని ఒక కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి చెబుతున్నాడు. దీనిపై సీబీఐ విచారణ కూడా చేయాలని అడుగుతున్నాం. విజయసాయిరెడ్డి తనకు డబ్బు ఇచ్చాడని కేంద్ర ప్రభుత్వ అధికారి ఒప్పుకున్న తర్వాత విజయసాయిరెడ్డిని వెంటనే అరెస్ట్ చేయాలి. రెండు లాఠీ దెబ్బలు తగిలిస్తే అన్ని నిజాలు బయటకు వస్తాయి" అని తెలిపారు. శాంతి వ్యవహారంలో తనకేమీ తెలియదని అంటున్నారని, అలాంటప్పుడు డీఎన్ఏ టెస్టుకు ఎందుకు వెనుకాడుతున్నారని ప్రశ్నించారు. డీఎన్ఏ టెస్టులో ఏమీ లేకపోతే మంచిదే కదా అని వ్యాఖ్యానించారు.



అమరావతిలోని సచివాలయంలో రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ని భూ పరిపాలన ప్రధాన కమిషనర్(సీసీఎల్ఏ)గా కొత్తగా బాధ్యతలు స్వీకరించిన జి.జయలక్ష్మి మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భూ దస్త్రాల అమలు తీరుపై జయలక్ష్మితో చర్చించిన మంత్రి అనగాని పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.



గ్రామ-వార్డు సచివాలయాల శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసిన గ్రామ-వార్డు సచివాలయాల శాఖ నూతన కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్. ఈ సందర్భంగా శాఖకు సంబంధించిన పలు విషయాలను ఇరువురూ చర్చించారు.



రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ, వయోవృద్ధులు, విభిన్న ప్రతిభా వంతుల సంక్షేమం, గ్రామ వార్డు సచివాలయాలు, వాలంటీర్ల శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామిని అమరావతి కార్యదర్శులు మంగళవారం నాడు వెలగపూడి లోని సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. విభిన్న ప్రతిభావంతుల శాఖ కార్యదర్శి ఎ.సూర్యకుమారి, సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి కె.కన్నబాబు, మర్యాద పూర్వకంగా కలిశారు.



# ఏపీ అసెంబ్లీ సెక్రటరీ జనరల్‌గా ప్రసన్న కుమార్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సెక్రటరీ జనరల్‌గా సూర్యదేవర ప్రసన్న కుమార్ నియమితులయ్యారు. శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు సమక్షంలో ఆయన మంగళవారం సెక్రటరీ జనరల్‌గా బాధ్యతలు స్వీకరించారు. ప్రసన్న కుమార్ భారత ప్రభుత్వంలో వివిధ హోదాల్లో దాదాపు 30 ఏళ్ళ పాటు వివిధ సేవలందించారు. అందులో 15 ఏళ్ళకు పైగా అత్యున్నత రాజ్యాంగ కార్యాలయాల్లో పని చేశారు. కార్యనిర్వాహక, శాసన, న్యాయవ్యవస్థలు మూడింటి పనితీరుపై అవగాహనను ప్రసన్న కుమార్‌కు స్పీకర్ అయ్యన్న పాత్రుడు సెక్రటరీ జనరల్ పదవికి ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను శాసన మండలి ఛైర్మన్ కొయ్యే మోషేను రాజు, శాసన వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ్ స్పీకర్ ఆమోదించారు. తదనంతరం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నియామకాన్ని ధృవీకరించారు.

ప్రసన్న కుమార్ గతంలో ఐదేళ్లపాటు లోకసభ స్పీకరకు ఓఎస్డీగా పనిచేశారు. పెన్షనర్ల గురించి ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరంపై లోకసభ స్పీకర్ బృందానికి అనుగుణంగా, పార్లమెంటులో జరిగింది జరిగినట్టుగా ప్రజలకు వెనువెంటనే తెలియజేసేందుకు మీడియాతో సన్నిహిత సమన్వయం చేశారు. 'లోకసభ టీవీ' పేరుతో స్పీకర్ నేతృత్వంలో టీవీ ఛానెల్ ఏర్పాటు చేయటంలో ఆయన కీలక పాత్ర పోషించారు.



తదనంతరం భారత ఉప రాష్ట్రపతి / రాజ్యసభ ఛైర్మన్ కార్యాలయంలో జాయింట్ డైరెక్టర్ మరియు డైరెక్టర్‌గా ఆరేళ్లకు పైగా పనిచేశారు. ఆయన 'రాజ్యసభ టీవీ' వ్యవస్థాపక సభ్యుల్లో ఒకరు.

ప్రసన్న కుమార్ దాదాపు మూడు సంవత్సరాలు ఢిల్లీ శాసనసభకు కార్యదర్శిగా పనిచేశారు. శాసనసభ సచివాలయంలో పనితీరు మెరుగు పరిచారు. శాసనసభ వివిధ విధానాల్లో పారదర్శకతను పెంచే సంస్కరణలను ప్రవేశపెట్టారు. ప్రసన్న కుమార్, భారత ప్రధాన న్యాయమూర్తి కార్యాలయంలో ఓఎస్డీ గా, భారత సుప్రీంకోర్టులో రిజిస్ట్రార్‌గా కూడా కొంతకాలం పనిచేశారు. ఆరంభంలో ఢిల్లీలో ఆకాశవాణి వార్తా విభాగంలో తెలుగులో న్యూస్‌రీడర్‌గా, విభాగాధిపతిగా పనిచేశారు. కొంతకాలం వార్తా విభాగంలో పరిపాలనా బాధ్యతలను కూడా నిర్వర్తించారు. కర్నూలులోని సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాలలో డిగ్రీలో పట్టా పొందిన ప్రసన్న కుమార్ తదనంతరం న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం నుండి పర్యావరణ శాస్త్రంలో ఎమ్మెస్సీ, ఎంఫిల్ చేశారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం నుండి న్యాయశాస్త్రంలో డిగ్రీ పొందారు.

## మరో మూడు రోజులు వర్షాలు

అమరావతి: అల్పపీడన ప్రభావంతో ఏపీలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈనెల 18, 19 తేదీల్లో రాష్ట్రంలో పలుచోట్ల భారీ వర్షాలు, అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్‌డీఎంఏ) వెల్లడించింది. బుధవారం అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తరు వర్షాలు పడతాయని తెలిపింది. గురు, శుక్రవారాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీఎస్‌డీఎంఏ ఎండీ రోణంకి కూర్మనాథ్ తెలిపారు. వాయువ్య పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో దక్షిణ ఒడిశా తీరానికి ఆనుకుని అల్పపీడనం ఏర్పడిందని వివరించారు.

## పోలీసులే వేధిస్తున్నారు... న్యాయం చేయండి

**హోంమంత్రి అనితకు ఫిర్యాదు చేసిన బాధిత కుటుంబ సభ్యులు**



అమరావతి (చైతన్యరథం): గుంటూరు నల్లపాడుకు చెందిన శంకరబేల తమ కుమార్తెను కిడ్నాప్ చేశా రంటూ స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా... తిరిగి తమపైనే పాక్సో కేసు పెట్టి గత రెండేళ్లుగా వేధింపులకు గురిచేస్తున్నారని బాధిత కుటుంబ సభ్యులు మంగళ వారం రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. వెంగళపూడి సచివాలయంలో హోంమంత్రి అనిత ను కలిసిన వారు తమకు జరిగిన అన్యాయాన్ని అనిత దృష్టికి తీసుకెళ్లారు. రెండు సంవ త్సరాల క్రితం జరిగిన సంఘటనలో తమ కుమార్తెను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న తమకు న్యాయం చేయాల్సిన పోలీసులే తమపై తప్పుడు ఆరోపణలు చేసి వేధిస్తున్నారని కన్నీంటి పర్యంతమయ్యారు. బాధిత కుటుంబం నుంచి వివరాలు సేకరించిన హోంమంత్రి అనిత... ఈ కేసును రీఓపెన్ చేయాలని అధికారులకు ఆదేశించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటానని తగిన న్యాయం చేస్తానని మంత్రి వారికి భరోసా కల్పించారు.

## డీజీపీని కలిసిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**-చిత్తూరు, కడపలో నేరాలపై ప్రత్యేక దృష్టిసారించాలి**

**-ఎర్రచందనం అక్రమ రవాణాను అరికట్టాలని వినతి**

విజయవాడ(చైతన్యరథం): రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావును మంగళవారం రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. చిత్తూరు జిల్లా, ఉమ్మడి కడప జిల్లాలోని ప్రస్తుత పరిస్థితుల గురించి ఆరా తీసుకున్నారు. నేరాలను అదుపు చేయడంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. చిత్తూరు, ఉమ్మడి కడప జిల్లాలో ఎర్రచందనం అక్రమ రవాణాపై దృష్టి సారించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.

## అవినీతిపై ఫిర్యాదులకు ఏసీబీ టోల్‌ఫ్రీ నెంబర్ 9440440057

అమరావతి: అవినీతిపై ఫిర్యాదులకు ఏసీబీ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 14400 ప్రస్తుతం పనిచేయట్లేదని అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. అవినీతి పై ఏమైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే ప్రజలు 9440440057 అనే మొబైల్ నంబర్ కు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల మధ్య కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని ఏసీబీ డీజీ అతుల్ సింగ్ తెలియజేశారు.

# ఆగస్ట్ 15 నుంచి అన్న క్యాంటీన్లు

**- మంత్రి మండిపల్లి వెల్లడి**



అమరావతి: రాష్ట్రంలో ఆగస్టు 15 నుంచి అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళవారం జరిగిన కేబినెట్ భేటీలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్ విధానంపై అధ్యయనం చేస్తున్నాం. త్వరలోనే ఈ పథకం ప్రారంభిస్తామని మంత్రి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు.

**ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సులు**

ఆర్టీసీ నుంచి ఎలక్ట్రిక్ బస్సులు నడిపేందుకు వివిధ సంస్థలతో చర్చలు జరుపుతున్నామని రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి తెలిపారు. మంగళవారం మీడియాతో మాట్లాడు తూ... పర్యావరణ పరిరక్షణకు అనుకూలంగా వాహనాలను ప్రోత్సహించాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచన అని అన్నారు. ఆర్టీసీ నుంచి త్వరలోనే ఎలక్ట్రిక్ బస్సులు రోడ్డెక్కనున్నాయని తెలిపారు. గత ఐదేళ్లలో ఆర్టీసీని వైసీపీ పూర్తిగా నిర్వీర్యం చేసిందని విమర్శలు గుప్పించారు. కొత్త బస్సులు కొనుగోలు చేయకుండా ప్రజల ప్రాణాలతో జగన్ చెలగాటమాడారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెలరోజుల్లోనే 200 వరకూ కొత్త బస్సులు రోడ్డెక్కాయన్నారు. వచ్చే మూడు నెలల్లో మరో 1200 కొత్త బస్సులు రోడెక్కేలా ఆర్డర్లు పెట్టామన్నారు. ఆర్టీసీ బస్సులకు చంద్రబాబు పెట్టిన అమరావతి బ్రాండ్ విఖ్యాతి సేలా జగన్ డాల్ఫిన్ బ్రాండ్ పేరుతో బస్సుల్ని ప్రోత్సహించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిగత కక్షతో జగన్ నిర్వీర్యం చేసిన అమరావతి బ్రాండ్ బస్సులను తిరిగి పునరుద్ధరిస్తామని మంత్రి రాం ప్రసాద్ రెడ్డి స్పష్టం చేశారు.

## టీడీపీ కార్యాలయంపై దాడి కేసు
# నిందితులకు బెయిల్ నిరాకరణ

గుంటూరు: టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో నిందితులకు గుంటూరు జిల్లా కోర్టు బెయిల్ నిరాకరించింది. నిందితుల బెయిల్ పిటిషన్‌పై గుంటూరు జిల్లా కోర్టులో విచారణ జరిగింది. అనా రోగ్య కారణాలతో గని రాంబాబు అనే వ్యక్తికి మాత్ర మే బెయిల్ మంజూరుచేసింది. దాడి ఘటనకు సం బంధించి అరెస్టయిన ఆరుగురు వైఎస్సార్సీపీ నేతలు బెయిలు పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్ విచారిం చిన న్యాయమూర్తి, నిందితుల్లో ఐదుగురికి బెయిల్ నిరాకరించారు. అనారోగ్య కారణాల రీత్యా గని రాంబాబు అనే నిందితుడికి బెయిలు మంజూరు చేశారు. టీడీపీ కేంద్రకార్యాలయంపై దాడి ఘటనకు సంబంధించి పోలీసులు ఇప్పటి వరకు 10 మందికి పైగా నిందితులను అరెస్టు చేశారు. అయితే కీలక నిందితులు పరారీలో ఉన్నారు. ఘటన జరిగినప్పుడు రాష్ట్రంలో వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలో ఉం డటంతో పోలీసులు తూతూ మంత్రంగా కేసు నమో దు చేశారు. ఎఫ్ఐఆర్ నమోదు, పాల్గొన్నవారి వివ రాలు, అసలు పాత్రధారుల వివరాలను అప్పట్లో సరిగా రికార్డు చేయలేదు. దీంతో నిందితులను గుర్తించడం,ఎవరి పాత్ర ఏమిటనేది నిర్ధారించడంపై పోలీసులు ఇప్పుడు తీవ్రంగా శ్రమించాల్సి వస్తోంది.

తాజా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసు విచారణను పోలీసులు వేగవంతం చేశా రు. సీసీ టీవీ దృశ్యాల ఆధారంగా మొత్తం 70 మందికిపైగా దాడిలో పాల్గొన్నట్లు గుర్తించారు. ఇం దులో భాగంగా పలువురు వైఎస్సార్సీపీ నేతలను ఇప్పటికే పోలీసులు అరెస్టు చేశారు. 2021 అక్టోబర్ లో టీడీపీ కార్యాలయంపై దాడి జరిగింది.

**వైఎస్సార్సీపీ కీలక నేతల ప్రమేయంపై దర్యాప్తు**

కేసు విచారణవేగవంతం కావడంతో వైఎస్సార్సీపీ నేతల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి, విజయవాడ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త దేవినేని అవినాష్, విజయవాడ కార్పొ రేటర్, విజయవాడ నగరపాలక వైఎస్సార్సీపీ ఫ్లోర్ లీడర్, తదితరులను నిందితులుగా చేర్చారు. మొత్తం ఇప్పటి వరకు పలువురు వైఎస్సార్సీపీ నేతలను నింది తులుగా గుంటూరు జిల్లా పోలీసులు గుర్తించారు. దీంతో కొందరు నేతలు ఇప్పటికే రాష్ట్రం వదిలి పారిపోయినట్లు పోలీసులు గుర్తించారు.

దాడిలో పాల్గొన్నవారు విజయవాడ నగరంలోని గుణదల, రాణిగారితోట, కృష్ణలంక ప్రాంతాలకు చెందిన వారని తెలుస్తోంది. వీరంతా వైఎస్సార్సీపీ నేత దేవినేని అవినాష్ అనుచరులని సమాచారం. నిందితుల్లో పలువురు కార్పొరేటర్లు సైతం ఉన్నట్లు తెలిసింది. 18వ డివిజన్ కార్పొరేటర్, వైఎస్సార్సీపీ ఫ్లోర్ లీడర్ అరవ సత్యం, 21వ డివిజన్ కార్పొరేటర్ పుప్పాల కుమారి కుమారుడు రాజా, దుర్గ గుడి పాలకమండలి సభ్యురాలు అద్దు మాధవి, గాంధీ సహకార బ్యాంకు డైరెక్టర్ జోగరాజు, మాజీ డిప్యూటీ మేయర్ దర్గారావు, తదితరులు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరి ప్రమేయంపై సాక్ష్యాలు సైతం ఇప్పటికే సేకరించినట్లు తెలిసింది.

# కేసీఆర్‌కు సుప్రీంలో ఎదురుదెబ్బ

- విద్యుత్ ఒప్పందాలపై కమిషన్ రద్దు చేయాలని పిటిషన్
- కమిషన్ విచారణ కొనసాగించాలన్న అత్యున్నత న్యాయస్థానం
- కమిషన్ చైర్మన్ నరసింహారెడ్డిని మార్చాలని ఆదేశం



న్యూఢిల్లీ: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు సుప్రీం కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్ కొనుగోళ్ళు,యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంట్ల నిర్మాణం అంశాల్లో జరిగిన అవకతవకలపై విచారిం చేందుకు తెలంగాణ ప్రభుత్వం జస్టిస్ నరసింహారెడ్డి చైర్మన్‌గా కమిషన్‌ను ఏర్పాటుచేసిన సంగతి తెలిసిం దే. అయితే, ఈ కమిషన్‌ను రద్దు చేయాలంటూ సుప్రీం కోర్టును కేసీఆర్ ఆశ్రయించారు. కేసీఆర్ పిటిషన్‌ను సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం మంగళవారం విచారించిం ది. అనంతరం కేసీఆర్ పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది. కమిషన్ విచారణ కొనసాగించాలని తెలి పింది. కొత్తగా నోటిఫికేషన్ జారీ చేయాల్సిన అవ సరం లేదని చెప్పింది. దీనిని జ్యుడీషియల్ ఎంక్వైరీ అనకుండా... ఎంక్వైరీ కమిషన్‌గా వ్యవహరించాలని తెలిపింది.

మరోవైపు, కమిషన్ చైర్మన్‌గా నరసింహారెడ్డి స్థానంలో మరొకరిని నియమించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. దీంతో, కమిషన్ చైర్మన్‌ను మారుస్తా మని సుప్రీంకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. రిటైర్డ్ జస్టిస్‌లతో తాము సంప్రదింపులు జరుపుతున్నా మని, కొత్త చైర్మన్ పేరును తెలిపేందుకు సమయం కావాలని... సోమవారం కొత్త చైర్మన్ పేరును తెలియజేస్తామని కోర్టుకు తెలిపింది.

# మెల్‌బోర్న్‌లో టీడీపీ విజయోత్సవాలు

ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్‌లో టీడీపీ గెలుపు సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ సినీ నటుడు శివాజీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నాళ్లై టీడీపీ తరుపున ప్రకటించిన లక్ష్య అన్నోగ అవకాశాలను అమలు పరచాలని కోరారు. అలాగే వైసీపీ వాళ్ళు సోషల్ మీడియాలో చేసే దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్య క్రమాలు ప్రేక్షకులను అలరించాయి. దాదాపు 1100మంది ఎన్ఆర్ఐ టీడీపీ కార్యకర్తలు, సానుభూతి పరులు విజయోత్సవ సంబరాలకు హాజరై సభను జయప్రదం చేశారు. తెలుగుదేశం మెల్బోర్న్ కమిటీ ఆధ్వర్యంలో గతంలో ఎన్నడూ జరగనంత అట్టహాసంగా సభను నిర్వహించారు. మెల్బోర్న్ టీడీపీ అధ్యక్షుడు లగడపాటి సుబ్బారావు ఆధ్వర్యంలో సభా కార్యక్రమాన్ని నిర్వహించారు.



## మొక్కులు చెల్లించుకున్న వినుకొండ టీడీపీ కార్యకర్తలు



వినుకొండ (చైతన్యరథం) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేయడం, వినుకొండ నియోజకవర్గం నుండి జీవీ ఆంజనేయులు భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా వినుకొండ 11వ వార్డు పైబంపేట నుండి మదమంచిపాడు ఆంజనేయస్వామి దేవస్థానం వరకు టీడీపీ శ్రేణులు పాదయాత్ర నిర్వహించారు. అనంతరం దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. స్థానిక టీడీపీ నాయకుడు మనయ్య ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాల్గొని కార్యకర్తలను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మల్లికార్జునరావు, జనసేన ఇన్‌చార్జ్ నాగ శ్రీను రాయల్, టీడీపీ నాయకులు వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులకు చెక్ పెట్టాలి

**- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ**



ఆళ్లగడ్డ (చైతన్యరథం) : నియోజకవర్గంలో ఇంటింటికీ తాగునీటి కొళాయిలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ రూరల్ వాటర్ సప్లై (ఆర్ డబ్ల్యూఎస్) అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆళ్లగడ్డలో అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. వాటర్ ట్యాంకులు ఎప్పటికప్పుడు క్లీన్ చేసి ప్రజలందరికీ తాగునీటి సమస్య లేకుండా చూడాలని కోరారు. ఎక్కడైనా వాటర్ ట్యాంకులు అందుబాటులో లేకపోతే తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైన చోట కొత్త వాటర్ ట్యాంకుల నిర్మాణం చేపట్టాలని ఆమె సూచించారు. నిధుల మంజూరు కోసం అవసరమైతే సంబంధిత మంత్రితో నేరుగా మాట్లాడి ఏర్పాటు చేస్తామని, నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

## నగరంపాలెం ప్రాంతాల్లో

# పారిశుధ్య సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- పలు కాలనీల్లో పర్యటించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**

గుంటూరు (చైతన్యరథం) : 23వ డివిజన్ లోని అనేక ప్రాంతాల్లో పారిశుధ్య సమస్యలు వెంటనే పరిష్కరించాలని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదయం 23వ డివిజన్ లోని వస్తాదివారి, గుంటూరువారితోట, సయ్యద్ సాహెబ్ కాలనీ, నగరంపాలెం ప్రాంతాల్లో ఎమ్మెల్యే గళ్ళా మాధవి విస్తృతంగా పర్యటించారు. తొలుత గుంటూరువారితోట పర్యటనలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యేకు పారిశుధ్య సమస్యలు స్వాగతం పలికాయి. డివిజన్ లోని స్టేట్ గెస్ట్ హౌస్ నార్త్ ఏరియా నుంచిలో మెయిన్ హోల్ సమస్య ఉన్నదని, డ్రైనేజీ నీళ్ళు రోడ్ల మీద పారుతున్నాయని, తీవ్ర దుర్గంధం వలన అనారోగ్యానికి గురవుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని వచ్చారు. మస్తాన్ బాబా దర్గా వెనుక రోడ్లలో పిచ్చి మొక్కలు పెరిగి, విషసర్పాలు తిరుగుతున్నాయని, మెయిన్ రోడ్డులో ఉన్న తమ ఇంటి ముందు మురుగునీరు తొలగించడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. మునిసిపల్ శానిటరీ అధికారులు డ్రైనేజీ విషయంలో ఎందుకు ఇంత నిర్లక్ష్యం ఎందుకు వహిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ప్రాంతంలో పారిశుధ్య సమస్యలే అధికంగా ఉన్నాయని వెంటనే మురుగును తొలగించాలని అధికారులను ఆదేశించారు. మస్తాన్ వలి బాబా దర్గా వెనుక నుండి నగరంపాలెం వెళ్లే ప్రధాన రహదారి అధ్వాన్నంగా తయారు అయ్యిందని, 2 అడుగుల గుంతలు పడి అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. గత ప్రభుత్వం కొత్త రోడ్డు మాట ప్రక్కన ఉంచితే గుంతలు కూడా పూడ్చలేని అసమర్థ పాలన చేసిందని, త్వరలోనే దీని పరిష్కారానికి అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీనిచ్చారు. పాత



గుంటూరు బజార్ లో ఒక ఉచిత మంచి నీటి కుళాయిని ఏర్పాటు చేయాలని కోరారు.

**అభివృద్ధికి సహకరించాలి... మంత్రి నారాయణకు గళ్ళా మాధవి వినతి**

గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించి అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణను ఎమ్మెల్యే గళ్ళా మాధవి విజ్ఞప్తి చేశారు. విజయవాడలోని మంత్రి నారాయణ క్యాంపు కార్యాలయంలో ఆయనను ఎమ్మెల్యే గళ్ళా మాధవి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న పనులు మరియు ప్రధాన సమస్యలైన రోడ్లు డ్రైనేజీ సమస్యల నివేదికను మంత్రి నారాయణ ముందు ఉంచారు. గత వైసీపీ పాలకుల ధన దోపిడీ కారణంగా నగరంలో అభివృద్ధి కుంటుపడిందని , ఒక పనిని పెళ్లి తరబడి కొనసాగిస్తున్నారని మంత్రి దృష్టికి ఎమ్మెల్యే గళ్ళా మాధవి తీసుకువెళ్లారు.

## పేదవాడి సమస్యలు తీర్చడమే నా ప్రథమ ప్రాధాన్యత

**- గిరిజన కాలనీల్లో అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తాం**

**- ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**

కందుకూరు (చైతన్యరథం): పేదవాడి సమస్యలను తీర్చడమే నా ప్రథమ ప్రాధాన్యమని నియోజకవర్గ ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. మంగళవారం కందుకూరు పట్టణం ఒకటవ వార్డు ఏకలవ్య నగర్ (ఎస్టీ కాలనీ) లో... విద్యాశాఖ, సమాచారంతో, జిల్లా గిరిజన సంక్షేమశాఖ(ఐటీడీఏ) ఆధ్వర్యంలో, గిరిజనులకు ఆధార్ నమోదు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సబ్ కలెక్టర్ జి.విద్యాధరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ... ఆధార్ నమోదు కోసం సిబ్బంది స్థానిక ప్రజల వద్దకే వచ్చి కార్డులు జారీ చేయడం, మంచి కార్యక్రమమని, దీనితోపాటు బర్త్ సర్టిఫికెట్లు ఇక్కడే జారీ చేస్తారని తెలిపారు. ఎస్టీ ప్రజల కష్టసుఖాలు తనకు తెలుసునని, వారి అభ్యున్నతి కోసం నిరంతరాయంగా ఉద్యమించి పట్టణ శివారు ప్రాంతంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. టీడీపీ అధిష్ఠానం నుంచి ఐదేళ్లు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పనిచేసిందని, అనాడు ఎస్టీలకు ఎస్టేట్ పట్టా ఇళ్లను కట్టించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. నియోజకవర్గంలోని మండలాల్లో కూడా త్వరలో ఆధార్ స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేస్తామని, ఆధార్ కేంద్రంలో బర్త్ సర్టిఫికెట్లు, కొత్త ఆధార్ కార్డుల జారీ, పాత ఆధార్ కార్డులకు ఫోన్ నెంబర్ లింక్, పేర్లలో తప్పుల సవరింపులు, బయోమెట్రిక్ అప్డేట్, 5 సంవత్సరాల పిల్లలకు బ్లూ ఆధార్ వంటి సేవలు అందుబాటులో ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఆధార్ నమోదు కేంద్రంలో.... స్టేట్ బ్యాంక్, ఇండియన్



బ్యాంక్ వారి సౌజన్యంతో స్థానిక పేదలకు, ఎస్టీలకు జీరో బ్యాలెన్స్ అకౌంట్లు కూడా అక్కడికక్కడే ఇవ్వడం జరుగుతుందని ఇంటూరి నాగేశ్వరరావు చెప్పారు. సమస్యను తెలియజేసిన వెంటనే ఇలాంటి కేంద్రాన్ని ఏర్పాటు చేయించిన సబ్ కలెక్టర్ కి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలియజేశారు. సబ్ కలెక్టర్ విద్యాధరి మాట్లాడుతూ... ప్రతి ఒక్కరికీ ఆధార్ అవసరమని, విద్యార్థుల చదువులకు, స్కాలర్‌షిప్‌లకు, మెడికల్ బిల్లుల, రిటైర్మెంట్లలో కు ఆధార్ సేవలు అవసరమవుతాయన్నారు. ఎమ్మెల్యే సూచన మేరకు ఇక్కడ ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. కందుకూరు మున్సిపల్ కమిషనర్ కె.వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఈనెల 23 నుంచి 27వ తేదీ వరకు ఎర్రవారిపాలెం, తూర్పుపల్లెపాలెం, గుర్రంవారిపాలెం, ఇన్నారెడ్డి కాలనీ సచివాలయాల్లో, ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ కేంద్రాలు పనిచేస్తాయన్నారు. ఈ సేవలను పట్టణ ప్రజలు వినియోగించుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో పరిమళ, తహసీల్దార్ రంగారెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించండి

**- ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్యకు ఆర్టీసీ కార్మికుల వినతి**

జగ్గయ్యపేట (చైతన్యరథం): తమ సమస్యలు పరిష్కరించాలని నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్యకు జగ్గయ్యపేట ఆర్టీసీ డిపో యూనియన్ కార్మికులు వినతి పత్రం అందజేశారు. మంగళవారం రాజగోపాల్ తాతయ్యని ఆయన నివాసంలో ఆర్టీసీ డిపో యూనియన్ కార్మికులు కలిసి తమ సమస్యలు విన్నవించుకున్నారు. అద్దె బస్సుల యజమానుల ప్రోత్సాహంతో జగ్గయ్యపేట డిపోలో నిర్వహించబడుతున్న హైర్ బస్సులలో 10 బస్సులు విజయవాడ డిపోకు బదిలీ చేస్తున్నారని జగ్గయ్యపేట డిపోకు అదనపు బస్సులు ఇచ్చే అవకాశం ఉందని ఆ



ప్రతిపాదనను వెంటనే నిలుపుదల చేయడంతో పాటు... జగ్గయ్యపేట, శ్రీశైలం నైట్ సర్వీస్ పునరుద్ధరించాలని వారు కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## రాష్ట్రంలో మొదలైన ప్రజా పరిపాలన

**- మన్నవ మోహనకృష్ణ**

**- జగన్ సృష్టించిన విధ్వంసం నుంచి బయటపడుతున్న ఏపీ**

**- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లుకు మంత్రివర్గం ఆమోదం తెలపడం హర్షణీయం**



గుంటూరు (చైతన్యరథం): జగన్ ప్రభుత్వం తెచ్చిన అత్యంత వివాదాస్పదమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలపడం హర్షణీయమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీల్లో భాగంగా ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లుపై మంత్రివర్గం నిర్ణయం తీసుకోవడం పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమౌతున్నాయని అన్నారు. జగన్ ప్రభుత్వం చేపట్టిన భూముల రీ-సర్వే అమలును నిలిపివేయడంతో పాటు... ఏపీ ల్యాండ్ టైటిలింగ్ ప్రివెన్షన్ యాక్ట్‌ను త్వరలోనే అమలు చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడంతో కబ్జాదారుల్లో గుబులు మొదలైందన్నారు. గత ఐదేళ్లుగా జగన్ చేపట్టిన వ్యవస్థల విధ్వంసాన్ని చంద్రబాబు చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నారని, అస్తవ్యస్తంగా మారిన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టేందుకు నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. వైసీపీ ప్రభుత్వం సృష్టించిన ఆర్థిక సంక్షోభాన్ని తట్టుకుంటూనే... ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలు మేరకు ఒక్కొక్క హామీని చంద్రబాబు ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కాని కొంతమంది వైసీపీ నాయకులు మాత్రం రాష్ట్ర ప్రభుత్వ పరిస్థితిపై దుష్ప్రచారం చేస్తూ లేనిపోని ఆరోపణలు చేయడం తగదన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయిన వెంటనే రాష్ట్రంలో ఐదుకు పరిపాలన వికేంద్రీకరణ పేరుతో పనులు లేక భవన నిర్మాణ కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని గుర్తుచేశారు.

వైసీపీ మొదటి ఆరు నెలల పాలనలో విధ్వంసం, కూల్చివేత పర్వాలు, కార్యకలాపాల ఆత్మహత్యలు, కాంట్రాక్టు రద్దులు, కక్షసాధింపు తప్ప ఏం లేదన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే ఏడాదికి ఆయన పింఛన్ల పెంపు సంతకంతో నిరుద్యోగులకు డీఎస్సీ సంతకం చేశారన్నారు. ఆగస్టు 15 నుంచి అన్నక్యాంటీన్ల పునరుద్ధరణతో పాటు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం వంటి పథకాలు అమలులోకి రాబోతున్నాయని తెలిపారు. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, అర్హులైన వారికి మూడు గ్యాస్ సిలిండర్ల పంపిణీ, ఇంటింటికీ కొళాయి నీటి సరఫరా వంటి పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తుందన్నారు. రెండునెలల పరిపాలన కూడా పూర్తి చేసుకోని ప్రభుత్వంపై వైసీపీ నాయకులు ఆరోపణలు చేయడం దుర్మార్గమని, ప్రజా పరిపాలన ఇప్పుడే మొదలైందని నెల రోజుల్లోనే అద్భుతాలు జరిగిపోవాలంటూ వైసీపీ నాయకులు మాట్లాడటం సరికాదని మోహనకృష్ణ హితవు పలికారు.

# ఆటోనగర్ పూర్తి చేసి చిలకలూరిపేటకు ప్రత్యేక గుర్తింపు తీసుకొస్తాం

- ఏపీఐఐసీ అధికారులతో కలిసి ఆటోనగర్‌ను పరిశీలించిన ప్రత్తిపాటి
- బుధవారం సాగర్ కుడి కాల్వ ద్వారా తాగునీటికి 5 టీఎంసీల విడుదల



చిలకలూరిపేట(చైతన్యరథం): [illegible]



[illegible]



[illegible]

## గత పాలకుల నిర్లక్ష్యమే ఈ పారిశుధ్య లోపం



- చిన్న చిన్న పనులకు సైతం పక్కన పెట్టి కాలయాపన చేసిన గత ప్రభుత్వం
- పారిశుధ్య లోపంపై పంచాయతీ అర్జీలు...
- సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పులివర్తి నాని హామీ

చంద్రగిరి (చైతన్యరథం): [illegible]

## మునగచర్లలో ఆషాడం సందడి... కన్నుల పండువగా బోనాలు

- దుర్గమ్మకు సారె సమర్పణ కోసం తరలిన టీడీపీ శ్రేణులు
- బోనం ఎత్తి నడిచిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ (చైతన్యరథం): [illegible]

## పెదకూరపాడు ప్రగతికి బాటలు వేస్తా

- ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ హామీ



పెదకూరపాడు (చైతన్యరథం): [illegible]